
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

ఆదివారం 06, ఆగష్టు 2023 | 16 పేజీలు

## కఠోర శ్రమ మాత్రమే న్యాయవాది విజయానికి మార్గం

- జిల్లా జడ్జి వసంత్

8వ పేజీలో...



- కళ్లకలకలు సీజనల్ ఇన్‌ఫెక్షన్ మాత్రమే
- చేతి రుమాలు తరచుగా మారిస్తే చాలు
- శుభ్రతే వ్యాధి నివారణకు శ్రీరామ రక్ష
- దురద అనిపించినా కళ్లు నలపకూడదు
- తగు జాగ్రత్తలు తీసుకుంటే తక్షణమే ఉపశమనం
- భౌతిక దూరం పాటిస్తే మంచిది

# టెన్షన్ వద్దు

### ప్రభాతవార్తతో శ్రీరక్ష వైద్యులు జీవీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

కళ్ల కలకలు కేవలం సీజనల్ ఇన్‌ఫెక్షన్ మాత్రమేనని ఈ విషయంలో ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని శ్రీరక్ష ఆసుపత్రి వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు సూచించారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నాలుగు నుండి వారం రోజుల వ్యవధిలో ఈ సమస్య నుండి బయటపడొచ్చని అన్నారు. గత కొద్ది రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఇది వైరల్ ఇన్‌ఫెక్షన్ అని పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ వర్షాకాలంలో అనేక రకాల ఇన్‌ఫెక్షన్‌లు వస్తాయని అందులో కళ్లకలకలు కూడా ఒకటని తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆసుపత్రికి వెళ్లకుండానే ఇన్‌ఫెక్షన్‌ను జయించవచ్చని అన్నారు.

2వ పేజీలో...

### ఎఫ్‌సిఐ గోదాముల నుంచి..

- తొలగిన ప్రతిష్ఠంభన
- 12 లక్షల టన్నులకు పైగా ధాన్యం బకాయిలకు మోక్షం

# లైన్ క్లియర్

## సిఎంఆర్ సరఫరాకి మిల్లర్లు సిద్ధం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా విషయంలో కొద్దినెలలుగా నెలకొన్న ప్రతిష్ఠంభన తొలగింది. ఎఫ్‌సిఐ గోదాములు ఖాళీ లేకపోవడంతో.,రాష్ట్రంలోని పలు రైస్‌మిల్లులకు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం కేటాయింపుల అంశం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఎలాట్‌మెంట్స్ అయితే ఇచ్చి ప్యాడీని మిల్లులకు తరలించారు కానీ.,ఆ సరుకుని మిల్లింగ్ చేయకుండా ఆపమని ప్రభుత్వమే చెప్పింది. ఎందుకంటే ఈ బియ్యాన్ని దాచుకునేందుకు గోదాములు ఖాళీ లేకపోవడమే కారణం. ఈ పర్యవసానంతో చాలామంది మిల్లుల యజమానులు ఆందోళనలో నలిగిపోయారు. ఆరుబయట ఉంచిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిసి సరుకు పాడైపోతుందేమోననే భయంతో అల్లాడిపోయారు. ఒక్క భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే 80వేలకు మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం నిల్వలు మిల్లింగ్‌కి నోచుకోలేదని అనధికారిక సమాచారం. కాగా ఇప్పుడు ప్రభుత్వం నుంచి లైన్‌క్లియర్ అయింది. మెల్లగా ధాన్యాన్ని ఆడటం మొదలెట్టామని కొందరు యాజమానులు ప్రభాతవార్తకు చెప్పారు. సిఎంఆర్ ద్వారా కేటాయింపబడిన ధాన్యాన్ని

2లో..





16లో.

## జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

# పడకేసిన.. పారిశుద్ధ్యం

- -కంపుకొడుతున్న రహదారులు
- -ఎక్కడి చెత్త అక్కడే
- -పంచాయతీ కార్మికుల సమ్మెతో నిలిచిన పారిశుద్ధ్య పనులు
- -ప్రత్యామ్నాయం వెతకని పాలకులు
- -పొంచి ఉన్న వ్యాధులు
- -ప్రజల ప్రాణాలతో చెలగాటం

9వ పేజీలో...





16లో.

## పోలీస్ అధికారులతో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం

# టెన్షన్ వద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

**లక్షణాలు..**

కండ్లల్లో ఒక పొరకు వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కళ్లు ఉబ్బడం, ఎర్రగా అవ్వడం, నొప్పి ఉండడం, కళ్ల వాపుతో పాటు పుసులు రావడం, జ్వరం, తలనొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు ఐదు నుంచి ఏడు రోజులు ఉంటాయి. దీనికి మనం చేసేది ఏమీ ఉండదు. దానంతట అదే తగ్గుతుంది.

కాకపోతే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వచ్చి విపరీతమైన జ్వరంతో పాటు చూపు కూడా కొంచెం ఇబ్బందిగా ఉండి తలనొప్పి వంటివి ఉంటే తప్పనిసరిగా కళ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. లేదంటే తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే ప్యారాసిటమాల్ ట్యాబ్లెట్ వేసుకోవాలి. దురద వంటి అలర్జీ ఉంటే సిట్రిజిన్ ట్యాబ్లెట్ వేసుకోవాలి.

**తగు జాగ్రత్తలు తీసుకోకుంటే ఇతరులకు వ్యాప్తి**

పరిసరాలలో కళ్ల కలకతో ఎవరైనా ఉంటే భౌతిక దూరం పాటించాలి. వారు వాడిన వస్తువులు తాకకూడదు. ఒకవేళ వస్తువులను ముట్టుకున్నా చేతులను నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. కళ్ల కలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడడం మంచిది. కళ్లను టిష్యూ పేపర్‌తో తుడిచి దాన్ని తక్షణమే దూరంగా పడేయాలి. తుడిచిన చేతి రుమాలుతో మళ్లీ తుడవకుండా ఉండాలి. చేతులు తరచుగా శుభ్రం చేసుకోవాలి. ఇది తరచుగా జరగాలి. తుడిచిన క్లాత్‌తోనే తుడిస్తే రీ ఇన్‌ఫెక్షన్ వస్తుంది. లేదంటే మీరు తుడిచిన చేతి రుమాలును మరొకరు ముట్టుకుంటే ఇంట్లో అందరికీ వచ్చే అవకాశం ఉంటుంది.

**పౌష్టికాహారం తీసుకోవాలి**

కళ్లు పొడిబారి ఉండి నొప్పులు వస్తుంటాయి. కాబట్టి టియర్ డ్రాప్స్ వేసుకుంటే కొంత ఉపశమనం వస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త ఉండాలి. విశ్రాంతితో పాటు ఎక్కువగా పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

**పెద్దగా భయపడాల్సిన అవసరంలేదు...**

పెద్దగా భయపడి కంటికి ఏదో అవుతుందని భయపడాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా కంటి శుభ్రత చాలా అవసరముంటుంది. కళ్ల కలక సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. రోజుకు 10-15 సార్లు చేతులు, కళ్లు శుభ్రం చేసుకోవాలి. కళ్లు నలపకూడదు. మసాలాతో కూడిన ఆహార పదార్థాలు తినకూడదు. ఎక్కువగా మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలి. గాలి, నీరు, టవల్స్, జేబు రుమాళ్ల వంటి దుస్తుల కారణంగా ఒకరి నుండి మరొకరికి వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఎఫ్‌సిఐ గోదాముల నుంచి లైన్‌క్లియర్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆడి ఎఫ్‌సిఐ కి పంపుతారా లేక ఇంకేదైనా చేస్తారా అంటే బహుశా అందరినీ ఒకేగాటన కట్టలేం. కాకపోతే ప్రస్తుతానికి మాత్రం కస్టమ్ మిల్లింగ్ రైస్ తయారీకి అనుమతి లభించినట్లే.

**రూ. 2072 కోట్ల విలువైన ధాన్యం బకాయిలు :**

ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి పలు మిల్లుల నుంచి 12లక్షల టన్నులకు పైగా సిఎంఆర్ బకాయిలున్నట్లు సివిల్‌సప్లయిస్ ఉన్నతాధికారులే కొందరు ఈఏడాది మే నెలలో ప్రకటించారు. ఇప్పటికి రెండు మాసాలు గడిచినందున ఈ సంఖ్యలో మార్పు ఉండవచ్చు కానీ, ఏదైనా రూ.2వేల కోట్లకు పైగా విలువైన సిఎంఆర్ ని వివిధ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి ఉన్నట్లు తెలుస్తున్నది. ఇది 05.07.2023 తేదీ నాటి అధికారిక నివేదికే. మార్చి 3 వ తేదీనాటి వివరాలను గమనించినా కూడా ఇదే పరిస్థితి ఉన్నది. 6.64 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్, అలానే 4.51 టన్నుల రారైస్ ని మిల్లర్లు ప్రభుత్వానికి అందించవలసి ఉన్నదని రాష్ట్ర సివిల్‌సప్లయిస్ వారి వెబ్‌సైట్‌లోనే ఉన్నది. కనీసం నెలకు 50వేల టన్నుల బియ్యాన్నయినా పంపాలని కూడా సర్కార్ వారికి సూచించింది.

2021-22 యాసంగికి సంబంధించి 2లక్షల37వేల310 టన్నుల సిఎంఆర్ బకాయిలు ఉండగా, దీని విలువ రూ.842.09కోట్లకుగాను, 25శాతం పెనాల్టీని ప్రభుత్వం ఇంపోజ్ చేసింది. అలానే ఇదే సీజన్‌లో వర్షాకాలపు పంటకు 2.22 లక్షల మెట్రిక్ టన్నులను రాష్ట్రంలోని మొత్తం 494 మిల్లుల వారు సమకూర్చాల్సి ఉంది. ఐతే సకాలంలో ఈ ప్రక్రియ పూర్తికానందున ఇక్కడ కూడా రూ.787.67కోట్లపైనా అదే 25శాతం జరిమానాని విధించారు. అయితే ఇందులో గోదాములు ఖాళీ లేక అధికారకంగా మిల్లింగ్ ఆపిన ధాన్యానికి సంబంధించిన అంశం చాలా కొద్దిపాటి మాత్రమే. అధికభాగం మిల్లర్లకు చెందిన రకరకాల కారణాలు ఇందులో ఉన్నాయి. ఏది ఏమైనా ఇన్నికోట్ల బకాయిలను త్వరిత గతిన ప్రభుత్వానికి అప్పగించాలని సివిల్‌సప్లయిస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఒత్తిడి చేస్తూనే ఉన్నది.

## మేడారం ... అయ్యోపాపం..

**ఎంత చేసిన బాధ తీరని విధంగా ఉంది**

**మేడారం -ఊరట్టం కాల్వపల్లి, నార్లాపురంలో ఊహించని నష్టం**

**కళ్ళ ముందే కనిపిస్తున్న వరద కల్లోలం**

**మేడారం, ప్రభాతవార్త :**

కుండ పోత వర్షానికి వరద భీభత్సం అల్లకల్లోలం సృష్టించి అయ్యోపాపం అనే విధంగా మేడారం పరిసర గ్రామాలను జంపన్నవాగు వరదతో ముంచింది. ఊహించని విధంగా కళ్ళ ఎదుటే కనిపిస్తున్నా తీరని నష్టం జరిగింది. దాతలు ముందుకు వచ్చి ఎంతో విధంగా సాయం చేస్తున్నారు. అయినప్పటికి తీరని లోటుగా మిగిలింది. మేడారం, ఊరట్టం, నార్లాపురంలో ఊహించని నష్టం వాటిల్లింది. అధికారులంమందరం అహర్నిశలు కృషి చేసినప్పటికి తీరని విధంగా ఉందని అంటున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మండల ప్రత్యేకాధికారి అలెం అప్పయ్య, తహసీల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్ శనివారం గ్రామాలను సందర్శించి వరద బాధితుల మొరను ఆలకించారు. అయ్యా ఏం చెప్పుకోవాలి .. బట్టలు, బియ్యం, ఆహార వస్తువులు ఇచ్చినప్పటికి కూడా చెప్పుకోలేని విధంగా ఇంటిల్లి పాది సర్వ కోల్పోయాం. ఏడాది కాలం పాటు తిరిగి కోలుకోలేని విధంగా ఇండ్లలోని సామాగ్రి నష్టపోయామన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ .. వరద భీభత్సం మాత్రం తమ కండ్ల ముందే మెదిలినట్లుగా కనిపిస్తుందని, వరద సంబవించి కల్లోలంగా మార్చిందన్నారు.





## ఆగస్టు 10 లోపు గృహలక్ష్మీకి దరఖాస్తు చేసుకోవాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ములుగు, ప్రభాతవార్త :**

ఆగస్టు 10 లోపు గృహలక్ష్మీ కింద లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గృహలక్ష్మీ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ములుగు జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గానికి 2590 ఇండ్లు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మండలాలకు 1200 ఇండ్లు మొత్తం 3790 గృహలక్ష్మీ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు తమ దరఖాస్తును ప్రతి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం గాని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఆగస్టు 10 తేదీ లోపు సమర్పించాలని ఆమె పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, గృహలక్ష్మీ కోసం ఎవరైన డబ్బులు అడిగితే సమీప ప్రభుత్వ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**దుగ్గొండి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మహాత్మాజ్యోతిభా పూలే బీసీ గురుకుల పాఠశాల గిర్నిబావి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఎస్ ప్రణయ్ 100 మీటర్ల పరుగులో మెరిట్‌లో ఉండగా 9, 10వ తరగతి విద్యార్థులు యస్.శ్రీధర్, ఏ.శ్రీధర్, కే.నిఖిల్, ఏ.విశాల్, యస్ నితిన్, ఆర్.చందు, యస్.శ్రీకాంత్, ప్రణయ్, బి. తరుణ్, యస్.చరణ్, పి.అకిరా, నందన్‌లు గట్టి పోటీని తట్టుకొని ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, పీఈటీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ రాజు, ఉపాధ్యాయులు సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, బషీర్, టి.రమేష్, యస్.రమేష్, కృష్ణమూర్తి, అనిత, సునీత, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ప్రేమలత, జూనియర్ అసిస్టెంట్ బాలకొమురెల్లి, వెంకన్న, ఉస్మాన్, శ్రీను, రవీందర్, రాధిక, బుచ్చయ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు కాంపల్లి విద్యార్థులు



**సీరోలు, ఆగస్టు05, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎన్‌టీఆర్ స్టేడియంలో ఇటీవల జరిగిన పోటీల్లో మండలంలోని కాంపెల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 18సంవత్సరాల బాలుర విభాగంలో కాంపల్లి పాఠశాల విద్యార్థులు బి.జశ్వంత్ 100మీటర్లు, 400మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానం, టి.అరవింద్ 400మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం, 16సంవత్సరాల విభాగంలో టి.నవీన్ 400మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం సాధించి ఆగస్టు 7న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి రెండవ నేషనల్ ఏఎఫ్ఐ జావెలిన్ డే స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికయ్యారు. కాగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు జి.రాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్‌డీఎఫ్ విద్యార్థులు

**పర్వతగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించగా మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ రాజులు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఎస్.అక్షయ సీఈసీ 2వ సంవత్సరం విద్యార్థిని అండర్- 18 ఆరు గురు పాల్గొని రన్నింగ్ విభాగంలో 100 మీటర్స్, 400 మీటర్స్, గోల్డ్ మెడల్ సాధించారు. బి.రమ్యశ్రీ ఎంపీసీ 2వ సంవత్సరానికి చెందిన అండర్ 16లో జావెలింగ్‌త్రో విభాగంలో కాంస్య పథకం సాధింగా విద్యార్థులు కళాశాల అధ్యాపకు బృందం అభినందించారు.



# కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో ప్రమాదం

## -ఓల్వా బస్‌ను ఢీ కొట్టిన టిప్పర్ -ఆరుగురికి గాయాలు

### ఓసీలో తప్పిన పెను ప్రమాదం

సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో ఓల్వా బస్‌ను టిప్పర్ ఢీ కొట్టడంతో ఆరుగురికి గాయాలు కాగా, ప్రాణ నష్టం జరగకుండా ఓసీలో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే .. కిష్టారం ఓపెన్‌కాస్టు గనిలో 2వ షిఫ్ట్ పూర్తి చేసుకొని మహాలక్ష్మీ క్యాంప్‌కు చెందిన ఓల్వా బస్ డ్రైవర్‌లు ఎక్కి కూర్చోగా, వెనుక నుండి టిప్పర్








వచ్చి బస్సును ఢీ కొట్టడంతో బస్సు మట్టి దిబ్బపై ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఆరుగురికి గాయాలు కాగా వారిని ఓసీ అధికారులు సత్తుపల్లి ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో కొత్తగూడెం సింగరేణి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పార్కింగ్ చేసి యున్న బస్సును టిప్పర్‌కు బ్రేక్‌లు పడక పోవడం వల్ల వెనుక నుండి బస్సును ఢీ కొట్టడం జరిగింది. అదృష్టవశాత్తు ఈ బస్సు మట్టి దిబ్బపై పడటం వల్ల ప్రాణ నష్టం జరగకుండా ఉంది. అదే ఓసీలో ఫల్టీ కొట్టినట్లయితే ప్రమాదంతో పాటు ప్రాణ నష్టం జరిగేదని కార్మికులు పేర్కొంటున్నారు. కిష్టారం ఓసీలో ఓవర్ బర్డెన్ తీసే మహాలక్ష్మీ క్యాంప్‌కు చెందిన పంకజ్ శర్మ, మహేంద్ర మరియు అశోక్ మెహత, అశ్వమర్ధిలు వీరంతా ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు. మరొక బాధితుడు షఫీకి ఈ ప్రమాదంలో గాయాలపాలైయ్యాడు. కిష్టారం ప్రాజెక్టు అధికారి నర్సింహారావు, సిబ్బంది గాయాలపాలైనటువంటి వీరిని ప్రాథమిక చికిత్స అనంతరం కొత్తగూడెం సింగరేణి ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని, ఒకరు మినహా, అందరికీ ఆరోగ్యం కుదుటపడిందని సాయంత్రానికి డిస్ చార్జ్ అవుతారని తెలిపారు. ఒకరికి నడుంకు బలమైన గాయం కావడంతో బెల్టువేసి చికిత్స అందిస్తున్నారని, ఆయన కూడా త్వరలో కోల్కుంటారని పీవో నర్సిహారావు తెలిపారు.

**బాధితులను సింగరేణి ఆదుకోవాలి :**

కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో మహాలక్ష్మీ క్యాంపులో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన డ్రైవర్‌లు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారని, వీరిని అన్ని విధాలుగా సింగరేణి ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, రాగమయిలు మరియు ఐఎన్‌టియుసీ కొత్తగూడెం సింగరేణి ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావులు అధికారులను కోరుతున్నారు. ప్రమాదానికి గురై సత్తుపల్లి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం వారు పరామర్శించి ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట కిష్టారం ఉప సర్పంచ్ కొలిపనేని ధనుంజయ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావులు ఉన్నారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

### - అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం

అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 05, ప్రభాతవార్త

మూడు నెలలకు ఒక సారి జరిగే సమావేశానికి కూడా తీరిక లేదా! మండలంలో పరిస్థితులుఎలా తెలుస్తాయి? పని చేయటం చేతకాకపోతే మండలానికి రాకండంటూ అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహంవ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులుగైర్హాజరవగా, మరికొందరు క్రిందిస్థాయి సిబ్బందిని పంపించటంపై ఎంపిపి సున్నం లలిత అసహనం వ్యక్తంచేశారు. సమావేశానికి తప్పనిసరిగా అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలన్నారు. క్రింది స్థాయి సిబ్బందినిపంపితే అడిగే ప్రశ్నలకు సమాదానం



చెప్పలేక నీళ్ళు నములుతున్నారని, ఇది సరైన పద్దతి కాదన్నారు. మద్రిగూడెం, రాజాపురం గ్రామాల మద్య వంతెన విషయమై ఆర్.అండ్.బి ఎఇ లఖాన్ నాయక్‌ను వివరణ అడుగగా, ప్రపోజల్ పంపించామని చెప్పటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షాలకే వాగులు పొంగుతుంటేరైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇటాంటి సమయాలలో ప్రాణనష్టం జరిగితే ఎవరు దీనికిబాధ్యత వహిస్తారన్నారు. ఎప్పుడూ చెప్పిన మాటే చెపుతున్నారే తప్ప పనులు మాత్రం జరగటంలేదని, పనులు చేయటం చేతకాకపోతే మండలానికి రాకండన్నారు. సమస్యలు తనకు తెలియజేస్తే యమ్మెల్యే దృష్టికితీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.సమావేశానికి రాకుండా, సమస్యలు వినిపించకుంటే అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసిలాలమ్మ, వైస్ ఎంపిపి రామారావు, ఎంపిడిఓ అన్నపూర్ణ. ఎంపిటిసిలు మహాలక్ష్మి, సీత, వెంకటలక్ష్మి, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ళుపైబడిన వారికి ఉచిత సేవలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

60 ఏళ్ళుపైబడిన వారికి అన్ని రకాల జబ్బుల చికిత్సలను ఉచితంగా అందించనున్నట్లు కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం ఇ లూధర్ , వైస్ ప్రిన్సిపాల్ డా॥బి. రంగారావులు తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వృద్దాప్య సమయంలో వచ్చే అనేక రకాల జబ్బులకు ఎంతో ఖర్చుతో వైద్యం చేయించడం ఇబ్బందులతో కూడిన విషయం కాబట్టి వారికి పూర్తి స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని అదే విధంగా అత్యవసర సేవలను కూడా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితులలో సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నందున అటువంటి అత్యవసర వైద్యాన్ని అధునాతన వసతులతో కూడిన కామినేని ఆస్పత్రిలో ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వి నియోగపరుచుకోవాలని తెలిపారు. గుండెపోటు, పక్షవాతం, తీవ్రమైన అనారోగ్యం, శ్వాస సంబంధిత



సమస్యలతో ఇబ్బంద ఇపడుతున్న వారికి, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 9491038393 , 9490294949 చరవాణిపై సంప్రదించాలని మార్కెటింగ్ గ్రూప్ హెడ్ కె.సత్యనారాయణ కోరారు.

## నేరాలు-దారుణాలు

### వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన రావెళ్ళ రవికుమార్ అనే వ్యక్తి వ్యాపార పనుల నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్నాని ఇంట్లో చెప్పి వెళ్ళాడని ఆతర్వాత సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యిందని రవికుమార్ భార్య నాగమణి శనివారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. పాల మార్కెటింగ్ వ్యాపార నిమిత్తం ఈ నెల ఒకటవ తేదీన ఇంటి నుంచి వెళ్ళిన రవికుమార్ ఆతర్వాత నుంచి జాడ లేదని చెప్పారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసారు. నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

### వాటర్ ట్యాంక్ ఎక్కి జిపి కార్మికుల నిరసన




దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం వాటర్ ట్యాంక్ ఎక్కి కార్మికులు నిరసన తెలిపారు. జిపి కార్మికుల నిరవధిక సమ్మె 31వ రోజు చేరుకోగా ప్రభుత్వ తీరుకు నిరసనగా దమ్మపేట ప్రధాన సెంటర్‌లో గల వాటర్‌ట్యాంక్ ఎక్కి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు పస్తులతో సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. అసెంబ్లీ ముగుస్తున్న క్రమంలో ప్రభుత్వం నిర్ణయం తెలియజేయాలని లేకుంటే ఇదే వాటర్ ట్యాంక్ ఎక్కి పైనుండి దూకుతామని అన్నారు. మా ఉసురు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిలి నశించిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

### రాగిజావ ప్యాకెట్‌లు పంపిణీ



దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన రాగి జావ ప్యాకెట్‌లను శనివారం మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఇఓ కీసరి లక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు బలమైన పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. పాఠశాల ఎండిఎం ప్రకారం కోడిగ్రుడ్డు మూడు రోజులు, రాగి జావ మూడు రోజులు వారానికి అందే విధంగా చూడాలని, ప్రతీ విద్యార్థికి 10గ్రాముల రాగిపిండి, బెల్లం మిశ్రమాన్ని జావలా తయారు చేసి ఇవ్వాలని అన్నారు. అదే విధంగా ప్రతీ విద్యార్థి తప్పకుండా తీసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి జగపతి, కె రామారావు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

**-టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గసభ్యులు రామాచారి**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను బదిలీలు, పదోన్నతులు నియామకాల ద్వారా భర్తీ చేయకుండా 2019 సంవత్సరంలో హడావిడిగా అప్‌గ్రేడ్ చేసిన పండిట్, పీఈటీ పోస్టులపై నెలకొన్న వివాదాన్ని త్వరగా పరిష్కరించకుండా ప్రభుత్వ ఉత్తర్వులు 317 అప్పీలను పరిష్కరించకుండా నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జరిగే పోరాటాలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని, ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రమని, ట్రెజరీలలో ఆమోదం పొందిన బిల్లులను ప్రభుత్వం వద్ద నెలలు తరబడి పెండింగ్‌లో ఉంచుతూ ఉపాధ్యాయుల ఆర్ధిఖ మూలాలను దెబ్బతీస్తున్నారని, తాము దాచుకున్న జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ పెన్షనరీ బెనిఫిట్స్ పీఆర్సీ బకాయిలు తదితర బిల్లును కూడా మంజూరు చేయడం లేదని ఈ కుబేర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండవ పీఆర్సీ గడువు ముగిసినందున వెంటనే రెండవ వేతన సవరణ కమిటీని నియమించాలని జూలై 2023 నుండి మధ్యంతర భృతి కల్పించాలని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథఖం సమర్థవంతంగా అమలు చేయాలని, తదితర 30 సమస్యలపై యూఎస్‌సీసీ చేపట్టిన పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రాగి జావ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖకు ఆదేశించింది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని 103 మధ్యాహ్న భోజన పథకం అమలయ్యే పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను అందించారు. ప్రతి పాఠశాలకు 4 క్వింటా బెల్లం, 4 క్వింటాల రాగి పిండిని పాఠశాలలకు అందించినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. వారానికి మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం విద్యార్థులకు రాగి జావను ప్రతి విద్యార్థికి 10 గ్రాముల బెల్లం, 10 గ్రాముల రాగి పిండి చొప్పున అందించడం జరుగుతుందని, ఆగస్టు నెలకు సరిపడా రాగి పిండి బెల్లంను 11 రోజులకు పాఠశాలలకు అందించినట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుమ్ముగూడెంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు ఈ రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ఔదార్యం

**-అత్యవసర సమయాల్లో అనారోగ్య బాధితులకు రక్తదానం చేస్తున్న వైనం**

**-పట్టణంలో పలువురు ప్రముఖుల అభినందనల వర్షం**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో ఏ ఆసుపత్రిలో నుండి ఫలానా వ్యక్తికి అత్యవసర సమయాల్లో రక్తం అవసరం ఉందని బాధిత కుటుంబసభ్యులు గాని, వైద్యులు సంప్రదించగానే అర్ధరాత్రి .. అపరాత్రి అన్న బేధం లేకుండా క్షణాల్లో ఆసుపత్రికి చేరుకుని అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ పలువురు మన్ననలను, పట్టణ ప్రముఖులు అభినందనలు పొందుతున్న మదర్‌థెరిస్సా చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో



శనివారం ముగ్గురు ట్రస్ట్ సభ్యులు ముగ్గురు అనారోగ్య బాధితులకు రక్తదానం చేసి వార్ల ప్రాణాలను కాపాడారు. వివరాలలోకి వెళితే .. భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మణుగూరుకు చెందిన జి.శ్రీదేవి మహిళ తీవ్ర రక్తహీనతతో అనగా రక్త పరిమాణ 3 గ్రాములు మాత్రమే కలిగి ఉండటంతో అత్యవసరంగా వైద్యులు రక్తం ఎక్కించాలని సూచించడంతో రక్తం కోసం ట్రస్ట్ సభ్యులను ఆశ్రయించారు. దీంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు డి.నిఖిల్‌కుమార్ సహాయంతో నాగ్ అజిత్ ద్వారా ఓ పాజిటివ్ రక్తాన్ని దానంచేయించి ఆదుకున్నారు. అదేవిధంగా ఉబ్బ పాపమ్మ అనే మహిళ తీవ్ర రక్తహీనతతో బాధపడుతూ రక్త పరిమాణం 3 గ్రామాలు మాత్రమే కలిగి ఉండడంతో రాంప్రసాద్ ద్వారా ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. మణుగూరుకు మండలం కరకగూడెం గ్రామానికి చెందిన కే.భద్రయ్య తీవ్ర రక్తహీనతతో బాధపడుతుండగా ట్రస్ట్ సభ్యులు ప్రేమ్‌కుమార్ బీ+ (పాజిటివ్) రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను,ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళిలను బాధిత కుటుంబసభ్యులతో పాటు వైద్యులు అభినందించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు తమ అభినందనలు తెలియజేశారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని కాటాయిగూడెం - మహాదేవపురం గ్రామాల మధ్య తాలిపేరు కెనల్‌పై ఉన్న బ్రిడ్జిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్సా వెంకటేశ్ (40) వ్యక్తి గత పనుల నిమిత్తం లక్ష్మీనగరం వచ్చాడు. తిరిగి ఇంటికి లక్ష్మీనగరం నుండి చిన్నఆర్లగూడెం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మహాదేవపురం గ్రామ సమీపంలో ఉన్న తాలిపేరు బ్రిడ్జిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో వెంకటేష్ తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు తల భాగం గుర్తు తెలియని విధంగా గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తహాశిల్దార్‌ను సన్మానించిన ముదిరాజ్ మహాసభ నాయకులు

*ప్రభాతవార్త, ఆగస్టు 05, రఘునాథపల్లి :*

ఇటీవలే బదిలీపై వచ్చిన నూతన తహాశిల్దార్ పి యుగంధర్‌ను ముదిరాజ్ మహాసభ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, మెమోంటో అందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, యువత జిల్లా అధ్యక్షులు ముప్పిడి మల్లేశం, మహాసభ మండల ప్రధాన కార్యదర్శి ఉత్తపు సత్యనారాయ, మండల ఉపాధ్యక్షులు నీల ఆగయ్య, బోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో కార్మికుల పోరాటం ఆగదు

*ప్రభాతవార్త, ఆగస్టు 05, పాలకుర్తి:*

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని గత నెల రోజులుగా గ్రామ పంచాయితి ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోగా ఛలో పాలకుర్తి కార్యక్రమాన్ని సామరస్యంగా, శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్న గ్రామ పంచాయితి ఉద్యోగులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్భందిస్తే కార్మికుల పోరాటం ఆగదని సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయితి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సీపీఎం నాయకులు రమేష్, సోమయ్య, గోపి, విజయేందర్, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, పాల్గొన్నారు.

**ఎంఎస్‌పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల**

# నియోజకవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

*భద్రాచలం క్రైం ప్రభాతవార్త*

భద్రాచలం పట్టణంలోని పీఎస్టీవో కార్యాలయం నందు ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంఎస్పి నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత 29 సంవత్సరాల నుండి ఎబిసిడి రిజర్వేషన్‌ల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న యోధుడు మంద కృష్ణ మాదిగ అని, ఎస్సీల వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం అంతిమ దశకు చేరిందని, ఈ అంతిమ దశలో భద్రాచలం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి, ప్రతి వాడ, ప్రతి కాలనీల నుండి మాదగలందరినీ భాగస్వాములు చేస్తూ ఆగస్టు 2వ వారంలో



హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయటంలో భాగంగా ఆగస్టు 6వ తేదీన ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ వస్తున్నా రని తెలియజేశారు. కాబట్టి భద్రాచల పట్టణంలో జరగబోయే కార్యకర్తల సమీక్ష సమావేశంకు ఎమ్మెస్‌పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కొప్పుల తిరుపతి మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, మేడ్చెర్ల లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

చిట్యాల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని సర్పంచ్ కక్కిరేణి బొందయ్య పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిన సందర్భంగా శనివారం మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో రైతును రాజుగా చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ఆత్మ హత్యలు లేని తెలంగాణ చేయాలనే ఉద్దేశ్యంతో రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అన్నదాతలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాతరాజు రమేష్, కొత్త యాదమ్మ, బట్టు కృష్ణ, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బల్గూరి సైదులు, కోఆప్షన్ సభ్యులు యాకారి మత్స్యగిరి, మండల కార్యదర్శి యాకారి నరేందర్, నాయ కులు చెన్నోజు విష్ణుచారి, యాకారి అమరేందర్, భీమిడి మహేందర్‌రెడ్డి, బద్రి శ్రవణ్, ఆవుల శ్రీశైలం, భాష మల్ల విష్ణు, చెన్నోజు భిక్షపతి, యాకారి వెంకులు తదితరులు పాల్గొన్నారు.






# వెంకన్న కుటుంబానికి అండగా ఉంటా - కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



పార్టీని నమ్ముకుని ఎల్లవేళలా సేవలందించిన నాయకులు మరియు కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకన్న కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిగించారు. కారనయనరకమంలో మండల పార్టీ అధినాయకుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి చింత దేవమ్మ పెద్దయ్య, కుశలవ రెడ్డి, చింత శరత్, సర్పంచ్ బింగి కొండయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం వింజ మూరు గ్రామ పరిధిలోగల శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి,వేదపండితులచే తీర్థప్రసాదాలు, ఆశీర్వ చనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజుగౌడ్, రాజేష్,వేణు,ఆలయ సిబ్బంది కొండల్ ,తదితరులు పాల్గొన్నారు.

# జానపద చిత్రీకరణ

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



మండలంలోని మాండ్ర నెమ్మాని గ్రామాల మధ్యలో జయంటూర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చక్కనైన చుక్కలరేడ అనే జానపద గేయ చిత్రీ కరణ మహోత్సవాన్ని శనివారం ప్రారంభించారు. ముందుగా నార్లగుట్ట శ్రీ ఉత్తరపల్లి లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయంలో అర్చకులు ఉత్తరపల్లి లక్ష్మీ నరసింహచార్యులు ప్రత్యేక పూజార్చనలు చేసిన అనంతరం మేడబోయిన మహేశ్ వ్యవసాయభూమిలో , మాండ్ర పల్లె ప్రకృతి వనాలలో షూటింగ్ నిర్వహించారు. పాట రచయిత కోటేష్, సంగీత దర్శకులు మంటిలింగస్వామి, నిర్మాత దేశగాని శంకరయ్య, కెమరామెన్ మంటి శంకర్, హీరో హీరోయిన్‌లు అక్కెనపల్లి భీష్మాచారి, శ్రీభాగ్యలు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో ముందు కార్మికుల ధర్నా

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి రాష్ట్రపతి ఆమోదముద్రకు పంపగా బిల్లు ఆమోదంలో జాప్యం జరుగుతున్న కారణం గా బిల్లు వెంటనే ఆమోదించాలని శనివారం ఉదయం 6 నుండి 8 వరకు బస్సులను ఎక్కడిక్కడే నిలిపివేసి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి సమంజ సమైనా బిజెపి విలీనాన్ని అడ్డుకుంటుందని కార్మికులు ఆరోపించారు, రాష్ట్రపతి భవన్ ముట్టడికి యత్నించిన వారిని అడ్డుకోవడం సమంజసం కాదని కార్మికులు పేర్కొన్నారు, బంద్‌తో తమ నిరసనను తెలియజేశారు.



# గాలికుంటు వాక్సినేషన్ విజయవంతం

ప్రభాతవార్త, బోనకల్

మండలంలోని గోవిందాపురం ఎ గ్రామంలో శనివారం గాలికుంటు వాక్సినేషన్ విజయవంతం అయింది. సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాపూరి శంకర్‌రావు ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ టాబ్లెట్లు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోమండల పశువైద్యులు అన్వేష్,, పశువైద్య సహాయకులు నాగేంద్ర కుమార్, చిన్నయ్య, శ్రీకాంత్,గోపాల మిత్రులు నాగేశ్వరరావు, ఆశోక్, త్రివేణి, రైతులు, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# జడ్పీ ఛైర్మన్‌కు యుటీఎఫ్ వినతి

ప్రభాతవార్త, బోనకల్



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజుకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. జిపిఎఫ్ జిపిఎఫ్ 2022 23 స్లిప్పులు ఆన్‌లైన్ చేయాలని, పాఠశాలలో పూర్తిస్థాయిలో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించాలని, గురుకుల, కెజిబివి పాఠశాల విద్యార్థులకు రాత్రి వేళ అనారోగ్య సమస్యలు వచ్చినపుడు జిల్లా కేంద్రానికి తీసుకెళ్లుటకు ఇబ్బంది కలుగుతుందని, బోనకల్ పిహెచ్‌సి నుంచి పూర్తిస్థాయి వైద్యం అందేలా కృషి చేయాలని , గోవిందాపురం ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న హిందీ పోస్టును భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, పి. పుల్లారావు, పి.నర్సింహారావు, రాఘవాచార్యులు, చంద్రప్రసాద్, టి.లక్ష్మి, పి.గోపాల రావు, చిన్న రంగారావు, కోటయ్య, జి. శ్రీనివాస్, వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

# తల్లిపాలే పౌష్టికాహారం

ప్రభాతవార్త, బోనకల్

తల్లిపాలే అసలైన పౌష్టికాహారం అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎస్.సుజాత అన్నారు. మండల పరిధిలోని చిన్నబీరవల్లి పంచాయతీలో ఉన్న అంగన్‌వాడీ 2 కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతలను వివరించారు. తల్లిపాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని, పిల్లల బ్రెయిన్ అభివృద్ధి అవుతుందని, పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని సూచించారు. తల్లిపాల వల్ల తల్లి, పిల్లల మధ్య దృఢ సంబంధం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మర్సకట్ల మరియమ్మ, స్కూల్ కాంప్లెక్స్ టీచర్ వి.రాంబాబు ,ఆయా ఎం.పద్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త, బోనకల్



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు సూచించారు. మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల చట్టాలు, ఫోక్సో చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టాలపై పై కస్తూర్బా గాంధీ పాఠశాలలోశనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం.నిస్సి, జిల్లా అడ్వైజర్ ఎం.యశోద, మధిర డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు, కళాశాల ఇన్‌ఛార్జి శైలజ, ఉపాధ్యాయులు మాట్లాడారు.

# బోడేపూడికి నివాళి

ప్రభాతవార్త, బోనకల్

మధిర మాజీ శాసన సభ్యులు, రైతు ఉద్యమ నాయకులు బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సిపిఎం కార్యాలయంలో శనివారం బోడేపూడి చిత్రపటానికి నాయకులు గుగులోత్ పంతు, డాక్టర్ గోపి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ బోడేపూడి వీర తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో రైతుల కోసం, వ్యవసాయ కూలీల కోసం పోరాటాలు నిర్వహించారన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చడానికి వైరా రిజర్వాయర్‌లో బోడేపూడి సుజల స్రవంతిని సాధించారన్నారు. నియోజకవర్గంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి అప్పారావు, గుగులోత్ నరేష్, నాయకులు మచ్చ గురవయ్య, కొమ్మినేని పిచ్చయ్య, రైతు సంఘం నాయకులు జోనేబోయిన గురవయ్య, నాయకులు ఏసుపోగుబాబు, బానోతు స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి సమస్య పరిష్కారం

నకిరేకల్, ఆగస్ట్ 05 ప్రభాతవార్త :

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో 2వ రోజు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాల కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పర్యటించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, శ్రీను, తాటికొండ వెంకన్న, రామలింగం, కోటయ్య, పరమేషం, రావిరాల జానయ్య, పెద్ది భిక్షం, చనగోని రాజశేఖర్, మహేష్, పరమేష్, సురేష్, సతీష్, నక్షత్, బాస్కర్, నాగరాజు, రమాకాంత్, ప్రసాద్, వెంకటేష్, రమేష్, జాని, మహేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

# మండలంలో జడ్పీ ఛైర్మన్ పర్యటన

ప్రభాతవార్త, బోనకల్

జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు శనివారం బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న తొలిమెట్టు కార్యక్ర మానికి హాజరై ఉపాధ్యాయ ను ద్దేశించి ప్రసంగించారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి భోజనం, పాఠశాలలో వసతులు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. జానకిపురంలో బిఆర్ఎస్ నాయకుడు కోట శ్రీకాంత్ తండ్రి కోట రోషయ్య తండ్రి దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.




# ప్రతి భవన నిర్మాణ కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలి

*ప్రభాతవార్త, ఆగస్టు 05, బచ్చన్నపేట:*

ప్రతి భవన నిర్మాణ కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని భవన కార్మిక నిర్మాణ రంగాల మండల అధ్యక్షుడు జెర్రిపోతుల రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో భవన కార్మిక నిర్మాణ రంగాల కార్మిక సంఘం 20వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసి కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఉద్యమాల ద్వారా రాష్ట్రంలో 1996 చట్టాన్ని సాధించిందని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వారు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10లక్షల ఇన్సురెన్స్, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, రాజు, పుల్లయ్య, తుడుం రాజ్‌కుమార్, టౌన్ అధ్యక్షులు రాగిచెట్టి అబ్బాయిలు, లింగం, మల్లేశం, కాంతి, యాకూబ్, రమేష్,సిద్దయ్య, కరుణాకర్, పర్వతాలు, మురళి, సత్తయ్య,రమేష్, మనోహర్, శీను, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బోనాలెత్తి ప్రదర్శనకు దిగిన పంచాయతీ కార్మికులు

*ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలంలో పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా శనివారం వినూత్నంగా బోనాలు ఎత్తి డప్పు వాయిద్యాల నడుమ ప్రదర్శన చేస్తూ నిరసన తెలిపారు. మండలంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 31 రోజులకు చేరినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై ప్రజాప్రతినిధులు చర్చించి తమను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, హెల్త్ బీమా కింద రూ.10లక్షలు ఇవ్వాలని, కనీస పనికి కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనాలతో ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి వలువరిని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మెయిన్ ఆస్పత్రిని సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*




సింగరేణి ప్రధాన ఆస్పత్రిని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంలు శనివారం సందర్శించారు. సెంట్రల్ వర్క్‌షాప్ కు సంబంధించిన అధికారులు, గురిజతంపు సంఘం నాయకులు కలిసి జనరల్ మజ్దూర్ తోట రవీంద్రబాబు అకాల మరణంవల్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా ఆస్పత్రికి సంబంధించిన అంశాలను మాట్లాడారు. సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం దామోదర్, ఏసీఎంఓ సుజాత, ఏజీఎం దుర్గాప్రసాద్, కార్పోరేట్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మోరె రమేష్, విజేందర్, హీరాలాల్, పోషం శ్రీనివాస్, కరాటే శ్రీనివాస్, భరత్, యాకూబ్ సాహెబ్ పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

*ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:*

శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మిప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి 5 గుంటల భూమిని అందజేసిన రాకేష్‌రెడ్డి

*ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:*



బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి తన బాల్య మిత్రుడు కొత్తగట్టు అంబదాసు అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకుని తనవంతు సహాయంగా 5 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని రాకేష్ రెడ్డిని అభినందించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు భూక్య రమేష్ నాయక్, కో ఆర్డినేటర్ పోలెపెల్లి రంజిత్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు రవిచంద్ర, ఉప సర్పంచ్ వంశీ, సూర్య నారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణి

*ప్రభాతవార్త, ఆగస్టు 05,జఫర్‌గడ్:*



మండలంలోని కూనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఇంచార్జి హెచ్ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న మొట్టమొదటి సారిగా మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేసిందన్నారు. కార్మికులు చాగంటి స్వప్న, నరిమేటి రజిత, చాగంటి సరితలకు చీరలను అందజేశారు. ఉపాధ్యాయులు రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, స్వరూప రాణి, కరుణశ్రీ, ప్రభాకర్, సిరాజ్, వేణుగోపాల్, విజయశ్రీ, శంకర్, ఉమ, శ్రీనాథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుని కుటుంబానికి పరామర్శ

*ప్రభాతవార్త, ఆగస్టు 05,పాలకుర్తి:*

మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మారెపెల్లి సోమయ్య (దివ్యాంగుడు) శనివారం అనారోగ్యంతో మృతిచెందగా జిల్లా టీఆర్‌వీఎస్ దయన్న దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుడి కుటుంబాన్ని పరామర్శించారు. సోమయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, అధ్యక్షుడు అంజయ్య, మండల అధ్యక్షుడు స్వామి, నాయకులు వెంకటేష్, నర్సయ్య, కుమారస్వామి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రి నిర్మించాలి

*ప్రభాతవార్త, ఆగస్టు 05, స్టేషన్‌ఘనపూర్:*



నియోజకవర్గంలో హామీలు తప్ప అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, లెదర్ పార్క్, మినీస్టేడియం మంజూరి చేశాడని సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం, ర్యాలీలు తప్ప ఆ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. ఇపుడేమో కొత్తగా 100 పడకల ఆసుపత్రి మంజూరి చేశామని మళ్లీ పాలాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. వారికి చిత్తశుద్ధి ఉంటే డివిజన్ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, మండల నాయకులు పోలెపల్లి సంపత్‌రెడ్డి, నీల రాము, శేఖర్, ఉపేందర్, శ్రీనివాస్, రఘు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

*ప్రభాతవార్త, ఆగస్టు 05, చిల్పూర్:*



తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని సీడీపీవో ఫ్లోరి అన్నారు. శనివారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో మండల సూపర్‌వైజర్ దూలమ్మ ఆధ్వర్యంలో తల్లిపాలు సురక్షణపై అవగాహణ, తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట తర్వాత తల్లి ముర్రి పాలు తాగించడం వలన తల్లి,బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని, ఇవి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బందిలా మారిన సర్పంచ్ ప్రకాశ్

*ప్రభాతవార్త, ఆగస్టు 05, పాలకుర్తి:*

మండలంలోని దర్దేపల్లి గ్రామంలో జీపీ సిబ్బంది సమ్మెతో వీధులన్నీ చెత్తగా మారడంతో గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్ సిబ్బందిగా మారి వీధులను శుభ్రం చేశారు. జీపీ కార్మికుల సిబ్బందితో గ్రామంలో చెత్తాచెదారం ఉండకుండా చేసేందుకు సర్పంచ్ నడుం బిగించారు. గ్రామంలో దండెమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం ఉన్న సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా అపరిశుభ్రంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్ స్వయంగా తానే చీపిరి పట్టి శుభ్రం చేశారు.

# చిల్డ్రన్స్ పార్కును అమరవీరుల స్మృతివనంగా ప్రకటించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




*కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:* తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమంలో కొత్తగూడెం ప్రాంతం... మరీ ముఖ్యంగా సింగరేని కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాల్లో పాల్గొన్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ గురునత చేశారు. తెలంగాణ అమరవీరుల మృతికి చిహ్నంగా కొత్తగూడెం బస్టాండ్ వద్ద ఉన్న చిల్డ్రన్స్ పార్కును అమరవీరుల స్మృతివనంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ హెడ్డాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జీఎం పర్సనల్‌కు బసవయ్యకు వినతి పత్రం అందించారు. 1969 సంవత్సరంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కొత్తగూడెంలో ఇదనదరు వ్యక్తులు అమరులయ్యారని, అదే విధంగా మలిదశ ఉద్యమంలో సైతం కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం చిరస్మరణీయమైన పోరాటాలు చేసిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కోసం సింగరేణి యాజమాననయం ఏదైనా ఒక కార్యాచరణ రూపొందిస్తే బాగుంటుందని వేచి చూశామని, అలాంటిదేమీ జరగకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలి ప్రత్యేక రాష్ట్రం అకాంక్షను తమ ఆత్మ బలిదానాలతో ప్రపంచానికి చాటిన అమరవీరుల త్యాగాలను మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, మాలోత్ వీరు నాయక్, నిరంజన్‌కుమార్, మల్లేష్‌లు పాల్గొన్నారు.




## జనం కోసం జనసేన కార్యక్రమం

*పాల్వంచ, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*



జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండల పరిధిలోని బంజారా కాలనీలో జనసేన కొత్తగూడెం ఇంచార్జి వేముల కార్తీక్ పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బంజారా కాలనీలో ప్రజలు తాగడానికి నీళ్లు లేక ఒక పంపు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు. అందుకే తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి పంపులు వేసి కనీసం వారికి తాగునీరు కల్పించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో జనసేన అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల సంపత్, రాంవర్మ, ఆది నాగ సాయి, హర్షవర్ధన్, శీలం దిలీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రుణమాఫీతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు

*పాల్వంచ, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీతో అన్నదాతలైన రైతుల్లో ఆనందోతానసలు వెల్లివిరుస్తున్నాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కు సొసైటీ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీతో పాటు రైతు బంధు, రైతుబీమా, ప్రభుత్వం మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు, 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తున్న మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని కొత్వాల అన్నారు. వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, బర్ల వెంకటరమణ, సీఈవో లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జిగా అమర్జాహాస్ బేగం

*కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:* ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి మహిళ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఖమ్మం పార్లమెంటరీ మహిళా కాంగ్రెస్ ఇంచార్జిగా అమర్జాహాన్ బేగం నియమితులు అయిన సందర్భంగా ఖమ్మం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న మాట్లాడుతూ... బూత్ స్థాయి నుంచి ప్రతీ మహిళను చైతన్య పర్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ మహిళా కృషి చేయాలని తెలిపారు. బీజేపీ హయాంలో మహిళలపై జరిగిన దాడులను, వివక్షతను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ గెలుపుకు దోహదపడాలని ప్రతీ ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, పొదలి జ్యోతి, మెరుగు పద్మశ్రీ, సుశీల, సావిత్రి పాల్గొన్నారు.




## తెలంగాణ తొలిదశ అమరవీరులకు బీఎస్పీ నివాళి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*



తెలంగాణ తొలిదశ ఉద్యమ సమయంలో జరిగిన పోలీసు కాల్పుల్లో దస్తగిరి, రాంచందర్‌లు ప్రాణాలు అర్పించినర రోజును పురస్కరించుకొని శనివారం రాత్రి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో 1969 ఏడాదికి ప్రత్యేక స్థానం ఉందని, పెద్ద మనుషుల ఒప్పందంను గాలికొదిలేయడంతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నిప్పు రాజుకుందని, నాటి ఆంధ్రా పాలకుల వివక్షకు వ్యతిరేకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్‌లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం అసెంబ్లీలో ఈ రోజు అమరవీరులకు నివాళులర్పిం అర్పించలేని ధీన స్థితిలో ఉందని మండిపడానదరు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, భూక్యా శంకర్, నీల, కవిత, పద్మ పాల్గొన్నారు.

## మూకమామిడి ప్రాజెక్టు ఎడమకాల్వ తూము వెంటనే ఎత్తించాలి

**-తహశీల్దార్‌కు వినతి**

*ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :*



మండలంలో అతిపెద్ద ప్రాజెక్టు మూకమామిడి ఎడమకాలువ తూమును వెంటనే ఎత్తించాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ములకలపల్లి తహశీల్దార్ పుల్లారావుకు ఆయకట్టు రైతులతో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ఎడమకాలువ తూము కిందకు పడిపోవడంతో ఆయకట్టు రైతులు నీరందక వరినాట్లు ఆగిపోయాయని, ఇప్పటికే రైతులు పోసిన వరినార్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్ల క్రితం రూ.9కోట్లతో మరమ్మతులు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని గుర్తుచేశారు. ప్రభుత్వ ధనాన్ని గుత్తేదారులు, అధికారులు కలిసి దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. మరమ్మతులను తక్షణమే పూర్తిచేసి ఎడమకాలువ తూము ఎత్తి ఆయకట్టు పరిధిలోని రైతుల పొలాలకు సాగునీరు అందించాలని, లేనిపక్షంలో రైతులతో పెద్దఎత్తున ఆందోళన చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల మధు, మంచాల సారయ్య, భూక్యా వెంకటేశ్వర్లు, వూకే వెంకటేష్, రంగయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, ముత్యాలు, కీసరి చలమన్‌రావు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

*చుంచుపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*



మండలంలోని ఎన్‌కేనగర్ పంచాయతీ బదావత్ తండా పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మీ, ఆయా అచ్చమ్మ పాల్గొన్నారు.

## ఎంపీపీ, జెడ్పీ వైస్ చైర్మన్లకు ఘన సన్మానం

*చుంచుపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*



పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావులను ఎంపీడీవో కార్యాలయం అధికారులు, సిబ్బంది అభినందించారు. శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, బదావత్ సీతారాములు, సీనియర్ అసిస్టెంట్ ఎండీ జానీపాషా, కార్యాలయం సిబ్బంది పావని, బేగం, వెంకట్, టైపిస్టు అంబికా, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 10న విద్యుత్ వినియోగదారుల సదస్సు

*ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :* ములకలపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు(విద్యుత్ వినియోగదారుల సదస్సు) 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి శనివారం తెలిపారు. ఈలోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరుమార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర వాటిపై అవగాహన కల్పించడం, రాతపూర్వక ఫిర్యాదులు వారి నుంచి స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, వినియోగదారులు లోకల్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కఠోర శ్రమ మాత్రమే న్యాయవాది విజయానికి మార్గం

**- జిల్లా జడ్జి వసంత్ పాటిల్**

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

న్యాయవాది విజయానికి, ప్రగతికి కఠోరమైన శ్రమ చేయడం ఒక్కటే మార్గమని, దీనికి ప్రత్యామ్నాయం లేదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. ఐఎంఏ హాల్‌లో శనివారం జరిగిన న్యాయవాద కార్యశాల ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యశాలను ప్రారంభించారు. బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలలో ఆయన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్జి వసంత్ పాటిల్

మాట్లాడారు. న్యాయవాదులు వృత్తిలో మెళకువలు మెరుగుపర్చుకోవడానికి ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలోని న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిత్యం మారుతున్న సమాజంలో మారుతున్న చట్టాలకు అనుగుణంగా న్యాయవాదులు తమ జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తాజా పర్చుకోవాలని ఉపదేశించారు. ఐఎల్‌పీఏ బాధ్యులు శాంసన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణ, ఇల్లెందు బార్ అధ్యక్షుడు మామిడి సత్యప్రకాష్, మణుగూరు అసోసియేషన్ సభ్యులు బండారు అరుణ్ చంద్ పాల్గొని ప్రసంగించారు.



## అదనపు కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు

కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు చేపట్టిన రాంబాబును టీఎన్‌జీవోల పక్షాన టీఎన్‌జీవో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు అమరనేని రామారావు, సోమయ్య, సీహెఛ్ రామారావు, ప్రకాష్, నరసింహారావు, రాంబాబు, జి.ఉష, పి.కల్యాణి, శశికళ, నందిని, సందీప్, మధుసూధన్, రాహుల్ పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీగా వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచి సెక్రటరీగా వై.రాంగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన ఎస్‌సీడబ్ల్యూయూ 12వ మహా సభలో ఏరియా నూతన బ్రాంచి కమిటీ ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు. ఏరియా బ్రాంచి సెక్రటరీగా వై.రాంగోపాల్, ఉపాధ్యక్షులుగా ఎంవీ రాంనర్సయ్య, అసిస్టెంట్ సెక్రటరీగా మేకల ఈశ్వర్, సహాయ కార్యదర్శిగా పుల్లారావు, ట్రెజరర్‌గా ఆవుల నాగరాజులు ఎన్నికయ్యారు. ఆఫీస్ బేరర్‌లుగా నంబూరి శ్రీనివాస్, ఎస్‌కే సుభానీ, ఆదర్ల సురేందర్, జి.గంగాదర్‌రావు, గొప్ప సుధాకర్, పి.సురేందర్‌లతోపాటు మరో 33 మందిని ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# చెత్త శుభ్రం చేసిన సిబ్బంది



చెత్తను ఎత్తి ట్రాక్టర్‌లో పోస్తున్న సిబ్బంది



చె(చి)త్త శుద్ధి కరువాయే...

ప్రచురితమైన వార్తా కథనం

**వార్త కథనానికి స్పందన**

చుంచుపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

చె(చి)త్త శుద్ధి కరువాయే... చెత్తపై బ్లీచింగ్... ప్రశ్నించిన ప్రజలకు సిబ్బంది ఘాటు సమాధానం... కార్యదర్శి చెప్పనిదే మేం చేయమంటున్న వైనం... అనే 'వార్తా' పేపర్‌లో వచ్చిన కథనానికి అధికారులు శనివారం స్పందించి మండలంలోని ఎన్‌కే నగర్ గ్రామ పంచాయతీ వార్డుల్లో రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారంతో, డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి ఉన్న డ్రైనేజీలను గ్రామ పంచాయతీ సిబ్బందితో అధికారులు దగ్గర ఉండి తీయించి, ఆ చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ధర డంపింగన యార్డుకు తరలించారు. అనంతరం అక్కడక్కడ రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన మొక్కలను తీయించారు. శుభ్రపర్చిన రోడ్ల ఇరువైపులా డ్రైనేజీల ఇరువైపులా బ్లీచింగ్ చల్లించారు. దోమలు వ్యాపించకుండా ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా, అనారోగ్య బారిన పడకుండా, ఫాగింగ్ చేయాలని తగు సూచనలు గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎంపీవో గుంటి సత్యనారాయణ తెలిపారు. ఇదంతా దగ్గరుండి చేయించిన ఎంపీవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపటంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# సెకండ్ ఏఎన్‌ఎంల శ్రమను గుర్తించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసనలో సెకండ్ ఏఎన్‌ఎంలు

**- ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట ధర్నా**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

పదహారేండ్లుగా ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ద్వితీయ శ్రేణి ఏఎన్‌ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్దబైఠాయించి పెద్ద ఎత్తు ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందించి తమ డిమాండ్ల వివరించారు. 16 సంవత్సరాలుగా సెకండన ఏఎన్‌ఎంలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామలవుతున్నారని, కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా బారిన పడి మృత్యువాత పడ్డారన్నారు. రెండో ఏఎన్‌ఎంలు తమను క్రమబదీనదకరించాలని, బీమా సౌకర్యం కలినపంచాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించానలి దశాబ్దాలుగా పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, ప్రియాంక, వీరమ్మ, అరుణ, కౌసల్య, జీజా బాయి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజల్లోకి వెళ్లండి

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండి**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 ః



ప్రతి ఒక్క బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ప్రజల్లోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మూడవ సారి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితిలోనే మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజాప్రతినిధులు, నాయకులు రావాలని మిగతా సమయాన్ని ప్రజల శ్రేయస్సు కోరకు వినియోగించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పోడు పట్టాలు, రైతు రుణమాఫీ హామీలు నెరవేర్చారన్నారు. మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించారని ఆయన తెలిపారు.

## మైనార్టీ గురుకుల కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

తెలంగాణ మైనార్టీ గురుకుల కకళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ మైనార్టీ అడ్మిషన్లు జరుగుతున్నాయని పాల్వంచ మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే బిపాషా తెలిపారు. పదవ తరగతి పాసైన ముస్లిం మైనార్టీ విద్యార్థులు టీఎంఆర్‌జేసీ, కేటీడీఎం గర్ల్స్1 గురుకుల కళాశాలలో ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ నెల 5 నుంచి 16వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తమ కళాశాలలో సంప్రదించి ఈ సువర్ణావకాశంను సద్వినియోగం చేసుకుఓవాలని, మరింత సమాచారం కోసం 9581786989 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-ఆదివాసీ ఐక్య కార్యాచరణ వేదిక ద్వారా పిలుపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆగష్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ ఐక్య కార్యాచరణ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ములకపాడు గ్రామంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమావేశం జరిగింది. తెల్లం హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మణిపూర్‌లో జరిగిన దుశ్చర్యలను ఖండిస్తూ ఆదివాసీ మృతులకు సంతాపం ప్రకటించారు. మణిపూర్‌లో దాడులకు గాయపడిన వారికి భయాందోళనలో ఉన్న వారికి వారి గ్రామాలకు వెళ్ళి మానసికంగా దైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాలు అండగా ఉండి ధైర్యం చెప్పాలని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లక్ష్మీనగరంలోని ఆదివాసీలు కదలి వచ్చి ర్యాలీలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్‌రావు, సోందె మల్లుదొర, సరియం భీమ్, చంటి, కామరాజు, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, మడకం భారతి, రాజేశ్వరి, పీ.వెంకటరమణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
స్థానిక 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్ నందు శనివారం ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్‌రావు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, శ్రీరామ్ హిల్స్ సొసైటీ కార్యదర్శి గుడిద శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు మోటామర్రి లక్ష్మీనారాయణ, పాండురంగారావు, పెంటలా రవికుమార్, వాచేపల్లి అంజిరెడ్డి, కృష్ణప్రసాద్, సామినేని అప్పారావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, పారుపల్లి సురేష్, బెల్లం మనోహర్, ఎల్‌వీ రావు, సాంబశివరావు, సుజాతరెడ్డి, కురివెళ్ల లక్ష్మీనారాయణ, శ్యామ్, నంజల పుల్లయ్య, వెంకట్రామయ్య, వాక శ్రీనివాసరెడ్డి, జ్యోతి, రేణుక, బ్రహ్మారెడ్డి, శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ రిబ్బన్ 5కె రన్ 2023కు ఆసక్తి గలవారు తన పేరును నమోదు చేసుకోండి

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాద్రికొత్తగూడెం జిల్లాల ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ సహకారంతో డిగ్రీ, పిజీ, జూనియర్ కళాశాల(రెడ్ రిబ్బన్ క్లబ్) విద్యార్థులకి అంతర్జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా భద్రాచలం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో రెడ్ రిబ్బన్ 5 కె రన్ 2023ను నిర్వహించడం జరుగుతుందని కావున ఆసక్తి గల జిల్లా విద్యార్థులు వారి పేర్లను సోమవారం సాయంత్రం 8 గంటలలోపు 9866207015, 9963130775 ఫోన్ నెంబర్లకు వాట్సాప్ చేసి రిజిస్టర్ చేసుకోగలరని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కోరారు.

## అసిస్టెంట్ కమిషనర్‌కు పలు సూచనలు చేసిన కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శనివారం ఉదయం కొత్తగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో అసిస్టెంట్ కమిషనర్‌కి ఇంతకు ముందు ఇచ్చిన విధులతోపాటు అదనంగా మరికొన్ని విధులు ఇవ్వడం జరిగింది. రెవెన్యూ సెక్షన్, ఆసరా పెన్షన్, కార్పొరేషన్ లోన్స్, కొత్త టాప్ కనెక్షన్ విభాగాలు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అదేవిధంగా అన్ని విభాగంలో అన్ని దరఖాస్తులు అసిస్టెంట్ కమిషనర్ పరిశీలించి కమిషనర్‌కి పంపడం జరుగుతుంది. దీనిలో ఎవరి లాగిన్ బాధ్యతలు వారి వద్దే ఉండే విధంగా, కంప్యూటర్ ఆపరేటర్‌కు లాగిన్‌తో సంబంధం లేకుండా చూడవలసింధిగా ఆదేశించడం జరిగింది.

# పడకేసిన పారిశుద్ధ్యం

**-కంపుకొడుతున్న రహదారులు**
**-ఎక్కడి చెత్త అక్కడే**
**-పంచాయతీ కార్మికుల సమ్మెతో నిలిచిన పారిశుద్ధ్య పనులు**
**-ప్రత్యామ్నాయం వెతకని పాలకులు**
**-పొంచి ఉన్న వ్యాధులు**
**-ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**చర్ల ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికుల సమ్మెతో పారిశుద్ధ్యం పడకేసింది. గత పది రోజులుగా కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుండటంతో పాలకులు పారిశుద్ధ్యం గురించి పట్టించుకోవడం మానేసారు. గత పదిరోజులుగా చర్ల మండల కేంద్రంతోపాటు ప్రధాన వీధులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. ప్రత్యాత్నయ మార్గాలు వెతకాల్సిన పాలకులు పట్టింపులేనితనంలో ప్రజల పాలిట శాపంగా మారింది. ప్రధాన వీధుల గుండా వెళ్లాలి అంటే ముక్కు మూసుకోవాల్సిందే. ఇదేమని అడిగిన ప్రజానికాని పంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టారు. మీమేం చెయ్యాలని సమాదానం ఇవ్వటంపై పంచాయతీ పాలకులకు ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మేరకు శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది.

**-కంపుకొడుతున్న రహదారులు**
మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా ప్రయానించాలని అంటే ప్రజలు బయపడుతున్నారు. ప్రతిరోజు ప్రధాన రహదారుల వెంట ఉన్న వ్యాపార కూడలితో పాటు పలు వీధుల్లో ఉండే చెత్తాచెదారాన్ని పంచాయతీ కార్మికులు శుభ్ర పరుస్తారు. వారు సమ్మెబాట పట్టడంతో వీధులతో పాటు నివాస గృహాల్లోని సైతం చెత్త పేరుకుపోయింది. దీంతో ఇంటి పరిశరాలతో పాటు వీధులు సైతం కంపు కొడుతున్నాయి.

**-ప్రత్యామ్నాయ మార్గాలు వెతకని**



**పాలకులు**
కార్మికు సమ్మె కారణాన్ని చూపుతూ పాలకులు ప్రత్యాత్నయ మార్గాలకు అన్వేసించ కుండా తమ కేమి పట్టనట్లు వ్యవహరించడంతో మండల ప్రజలు పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లపై పెదవి విరిస్తున్నారు. పంచాయతీ పాలనలో ముఖ్య భూమిక పోషించే పంచాయతీ సెక్రటరీలు సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. పల్లెలే పట్టణాలకు పట్టుగొమ్ములని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు పెద్ద పీట వేసింది. కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు కేటాయించింది. పారిశుద్ధ్య పనుల కోసం పంచాయతీకి ఓ ట్రాక్టర్‌ను కేటాయించింది. పంచాయతీలకు అన్ని సౌకర్యాలు ఉన్నా పనులు చేపట్టడంలో అలసత్వం చూపిస్తున్నారు. ప్రత్యాత్నయ మార్గాలపై దృష్టి సారించడం లేదని ప్రజలు పెదవి విరిస్తున్నారు.

**-పొంచి ఉన్న వ్యాధులు**
పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో ఏజెన్సీలో వ్యాధులు పొంచి ఉన్నాయి. ప్రధాన రహదారులతో పాటు ఇంటి పరిశరాలతో పేరుకుపోయిన చెత్త గత నాలుగురోజులు కురుస్తున్న వర్షాలకు కుళ్లి దుర్వాసన వెదజల్లుతుంది. ఎక్కడ నీరు అక్కడే నిల్వ ఉండటం దోమల వ్యాప్తి ఉదృతం అయ్యింది. వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాల్సిన ప్రజా ఆరోగ్యశాఖ పంచాయతీ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం ప్రజల ప్రాణాలకు పెనుముప్పుగా వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఎండాకాలంలోనే మండలంలో డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు మండలంలో చోటుచేసుకున్నాయి. చేతులు కలినాక కాళ్ళు పట్టుకున్న పాత సమెతను గుర్తు చేస్తూ ప్రజలు అనారోగ్యం పాలుకాకుండా పంచాయతీ అధికారులు పాలకులు వైద్యాఆరోగ్యశాఖ ప్రజారక్షణపై తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




## పెద్ద కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన డివిజన్ కార్పొరేటర్ కృష్ణ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



41వ డివిజన్ చెరువు బజార్ హనుమాన్ బస్తీ నందు శనివారం రూ.22 లక్షలతో నిర్మిస్తున్న నూతన పెద్ద కాలువ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, డీఈ స్వరూప రాణి, ఏఈ జ్యోతి పరిశీలించారు. ఈ కాలువ కాకుండా రోడ్‌కి రెండో వైపు మేజర్ కాలువ నిర్మాణం జరగవలసి ఉన్నది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కృష్ణ మాట్లాడుతూ.. ఈ నిర్మాణంలో ఉన్న పెద్ద కాలువ నుండి 39,40,41 డివిజన్‌ల, జమ్మిబండ మెయిన్ రోడ్ కాలువల నీరు ఇదే కాలువ నుండి లకారం వాగులోకి వెళ్తాయని, నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాకార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, కాంట్రాక్టార్ సంక్రాతి ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు చిన్ని, అప్పారావు, సాయికృష్ణ, సల్మాన్ బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం చేసిన పల్లా కిరణ్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



ఖమ్మం కార్పొరేషన్ పరిది లోని పల్లా కిరణ్‌కుమార్ తన కుమార్తె పల్లా హాసిని పుట్టిన రోజు సందర్భంగా తమ వంతుగా ఎవరికైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో దంసలాపురం న్యూకాలనీ ప్రాంతానికి చెందిన ఆర్. వెంకటలక్ష్మి అనే యువతి ఇటీవల ఫైర్ యాక్సిడెంట్ అయ్యి ఒళ్లంతా కాలి పోయి ఎడమ చెయ్యి తీసువేయడం జరిగిందని, అలాగే ముస్తాఫానగర్ 22 డివిజన్‌లో ఉంటున్న ఎస్.కర్ణ అనే మహిళ తీవ్రమైన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి రాగానే వెంటనే స్పందించి ఆ ఇద్దరికి మందుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అనారోగ్య బాధితుల కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సోంపల్లి గ్రామంలో వైద్యశిబిరం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలంలోని ప్రాథమిక వైద్యశాల ఎం.పీ బంజర పరిధిలో గల సోంపల్లి గ్రామం నందు గత వారం రోజుల నుండి హెల్త్‌క్యాంపులు డా.ఎం.లక్ష్మిసాహితీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం కూడా నిర్వహించిన వైద్యశిభిరంలో 21 మంది జ్వరపీడితులని పరీక్షించి 8 మంది నుండి టీ హబ్‌కు డెంగ్యూ టెస్టు కొరకు సాంపిల్స్ తీయడం జరిగింది. అదేవిధంగా 8 మంది రక్తపూతలను సేకరించి మలేరియా టెస్టుకు పంపించారు. గత నెల జూలై 7వ తారీఖు నుండి ఇప్పటి వరకు ప్రతి రోజు ఇంటింటా సర్వే చేయించడం జరుగుతుందని, ఫ్రైడే డ్రైడేను చేయించడం జరుగుతుందని డా.ఎం.లక్ష్మిసాహితి తెలియజేశారు. అలాగే ఇప్పటి వరకు 4 సార్లు దోమల మందును పిచికారి చేయడం జరిగిందని, 3 సార్లు ఫాగింగ్ చేయడం జరిగిందని, 4 సార్లు బ్లీచింగ్‌ను చల్లిచడం జరిగిందని తెలియజేశారు. వారానికి మూడు సార్లు టీ -హబ్‌కు రక్తనమూనాలను పంపించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 8 సార్లు హెల్త్ క్యాంపును పెట్టామని తెలిపారు. అలాగే ఆగష్టు నెల 1వ తేదీ నుండి సోంపల్లి గ్రామంలో ప్రతి రోజు హెల్త్‌క్యాంపు నిర్వహించి ఆగష్టు నెల మొత్తం గ్రామంలో జ్వరాలు పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు హెల్త్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు అధైర్య పడవద్దని స్థానిక ప్రజలకు సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే పీహెచ్‌సీకు వచ్చినట్లయితే మలేరియా, అవసరమైన వారికి డెంగ్యూ పరీక్షలు, ప్లేట్‌లెట్ కౌంట్, పరీక్షలు చేసి బంజర నందు చికిత్స అందించబడునని, కావున ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి పీహెచ్‌సీ సేవలను వినియోగించాలని కోరారు. 33 మందిని ఇప్పటి వరకు ఎన్‌ఎస్‌ఐ పాజిటివ్‌లు రాగా ఇంకా 12 మంది పాల్వంచలో ఉన్నారని, మిగతా వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని, ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి అదుపులోనే ఉందని తెలియజేశారు.




# వరద బాధితులకు అండగా కాంగ్రెస్‌పార్టీ

## నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన డా.చందా సంతోష్‌కుమార్



**కరకగూడెం,ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ ఆద్వర్యంలో టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ శనివారం బారీవర్షాలకు దెబ్బతిన్న వరదబాధిత కుటుంబాలను, పరామర్శించి,వివిధ గ్రామాలకు చెందిన 60 కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీచేశారు.ఈ వారు మాట్లాడుతూ వర్షాల వలన వరదలు వచ్చి అనేక మంది ఇళ్లులు కోల్పోయి,వ్యవసాయ పొలాలు కోతకు గురై ఇసుక మేటలు వేసి చాలా మంది,తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఎవరు అధైర్యపడవద్దని మీకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పినపిక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుదాకర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కణితి కృష్ణ,నియోజక యుత్ సెక్రటరి మిట్టపల్లి నితిన్,పినపాక మండల అద్యక్షులు గొడిశాల రామనాధం, భట్టుపల్లి సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు, మణుగూరు మండల పీరినాకి నవీన్, బూర్గంపాడు మండల అధ్యలు దుగ్యంపూడి కృష్ణరెడ్డి, బూర్గంపాడు మహీళానాయకురాలు కామేశ్వవరి చౌదరి,పినపాక మండల మైనారిటీ అద్యక్షులు మదార్‌సాహెబ్ కరకగూడెం యువజన అధ్యక్షుడు కునుసోత్ సాగర్,సయ్యద్ ఉమర్,మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్తమ్మ,యర్రా సురేష్,జలగం కృష్ణ,షేక్ రఫి,భూక్యరాందాస్,కోరగట్ల విశ్వనాధం,చెన్నూరి రవేందర్,ధనుంజ్‌యి తధితరులు పాల్గొన్నారు..

## మల్లెపల్లి చెరువు బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 5 :**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మల్లెపల్లి చెరువు ముంపు బాధిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్ధార్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్డీ నాసర్ పాషా, ఎ.మంగిలాల్, శంకర్‌నాయక్, శివరామకృష్ణ, వీర్రాజు, రామకృష్ణ, వెంకటేశ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడెపూడి, దంతులూరి ఆశయాల కోసం పని చేయాలి

**-సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 5 :**



భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఆధ్వర్యంలో స్థానిక శ్రామిక భవన్‌లో బోడెపూడి వెంకటేశ్వరరావు, దంతులూరి నర్సింహారాజుల వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండల సీపీఎం కార్యదర్శి కొడిశాల రాములు మాట్లాడుతూ బోడెపూడి, దంతులూరి ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు. తొలుత వారి చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నందం ఈశ్వర్‌రావు, రంగా వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల జంగ్ సైరన్‌తో నిలిచిన బస్సులు

**మణుగూరు రూరల్,ఆగష్టు 05 ప్రభాతవార్త:**
ఆర్టీసీ కార్మికుల విలీనం బిల్లుకు గవర్నర్ మద్దతు తెలపక పోవడంతో ఆర్టీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా జంగ్ సైరన్ సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో శనివారం మణుగూరు ఆర్టీసీ కార్మికులు ఉదయం 6 గంటల నుండి 8గంటల వరకు బస్సులను నిలిపి వేశారు. బస్సులు అన్నీ డిపోకే పరిమితం అయ్యాయి. ఆర్టీసీ విలీన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టెందుకు గవర్నర్ అనుమతించకపోవడం అన్యాయమన్నారు. ఆర్టీసీ విలీనానికి అడ్డుపడితే సహించేది లేదని,తమ పొట్ట కొట్టవద్దంటు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.



## ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి

**-మణుగూరు యూటీఎఫ్ అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 5 :**



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ వెంటనే మొదలు పెట్టాలని మణుగూరు మండల యూటీఎఫ్ అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో మణుగూరు, అశ్వాపురం మండలాల యూటీఎఫ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మధ్యంతర భృతితో కూడిన పీఆర్సీ వెంటనే అమలు చేయాలన్నారు. క్యాస్‌లెస్ ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు పర్చాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురికి 25వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసిన గౌతమీ

**అశ్వాపురం,ఆగష్టు05,ప్రభాతవార్త.**
గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ శనివారం ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినికి 15వేలు,అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి 10వేల రూపాయలు ఆర్థికసాయం అందించింది.అశ్వాపురంకు చెందిన మిట్టపల్లి వర్షిత భద్రాచలంలోని మారుతి పారా మెడికల్ కాలేజిలో డిఎంఎల్‌టి ద్వితీయ సంవత్సరం చదువుతుంది.నిరుపేద కుటుంబానికి చెందిన వర్షితకు తండ్రి లేకపోవడం,తల్లి ఇండ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిసు_ంది.ఆర్థికస్థోమత లేక ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన ఫౌండేషన్‌సభ్యులు విద్యార్థిని పరీక్ష,హాస్టల్ ఫీజులకు ఆర్థికసాయం అందజేశారు.మండలకేంద్రంలోని చింతిర్యాల క్రాస్‌రోడ్డులో కోపూరి రాంబాబు పక్షవాతం మరియు కాలేయవ్యాధితో బాధపడుతున్నాడు.అతని భార్య గౌతమీనగర్‌లో ఇంటిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది.భర్త వైద్యఖర్చులకు ఆర్థికసాయం కావాలని ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు బాధితుడికి నగదు అందజేశారు.ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఇ నారాయణరాజు బాధితులకు నగదు అందజేశారు.



## కార్పొరేట్ హాస్పిటల్స్ సేవలు లయన్స్ ఆధ్వర్యంలో మారుమూల ప్రజలకు

**మణుగూరు రూరల్,ఆగష్టు 05 ప్రభాతవార్త:**




కార్పొరేట్ హాస్పిటల్స్ సేవలు లయన్స్‌క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు అందించడం అభినందనీయమని మణుగూరు ప్రముఖ వైద్యులు కోటేశ్వరరావు,గణేష్‌లు అన్నారు. శనివారం హైద్రాబాద్ ఏవిస్ హాస్పిటల్స్ వారిచే వెరికోస్ వైన్స్ పై ఉచిత వైద్య శిబిరం మణుగూరు అంబేద్కర్ సెంటర్ డాక్టర్ కోటేశ్వరరావు హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసి ప్రజలకు అల్సర్,బోదకాలు,నరాల వ్యవస్థ నలిగిపోవడం, ఇతర వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్‌కుమార్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు,పాస్ట్ జడ్సి దొసపాటి వెంకటేశ్వరరావు,ప్రొగ్రాం చైర్ పర్సన్ గాజుల రమేష్, వెంకటేశ్వరరావు, డాక్టర్, బాలకృష్ణ, కృష్ణమోహన్, తారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రభాతవార్త, ఆగష్టు 05, రఘునాథపల్లి :**



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశిల్దార్ పి యుగేందర్‌ను బీఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మండల సీనియర్ నాయకుడు నామాల బుచ్చన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరక్టర్ రాజు, మాల రాజు, నాయకులు సునీత, రమ్య, సృజన్ కుమార్, హరీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, ఆగస్టు05, (ప్రభాతవార్త)
అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ మరిపెడ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని ఐదో వార్డులో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పిల్లలకు డబ్బాపాలు కాకుండా తల్లిపాలే త్రాగించాలన్నారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు వివరించారు. మహిళలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నుండి అందించే పాలు, గ్రుడ్లు, పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ సౌందర్య, కళ,సునిత, గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు స్టేవిధించడం పట్ల కాంగ్రెస్ సంబురాలు

గార్ల, ఆగష్టు5 (ప్రభాతవార్త):
జాతీయ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధిపై గుజరాత్ హైకోర్టు విధించిన రెండేళ్ళ పాటు నిషేదాన్ని దేశఅత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల మండల కాంగ్రేస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తు మండలంలో సంబురాలు జరుపుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేను స్వాగతిస్తు మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేశారు. ఈసందర్భంగా మండలవర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి, ప్రస్తుత ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గుండా వెంకట్‌రెడ్డి,లు



మాట్లాడుతు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4025కి.మి పాదయాత్రలో ప్రజలందరిని కలుసుకొని సమస్యలను తెలుసుకొని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో మమేకమై ప్రజాధారణ, పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టడాన్ని జీర్ణించుకోలేకనే బిజెపి ప్రభుత్వ కుటిల రాజకీయాల వలనే రాహుల్‌గాంధిపై నిషేదం విధించడం జరిగిందని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రేస్ పార్టికి బ్రహ్మరథంపట్టి అధికారం పట్టకట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోశంషాద్‌బేగం, పసుపులేటి రామారావు, ఎద్దురవికుమార్, అందనాల లక్ష్మీనారాయణ, జనార్దన్‌దొర, పల్లానర్సయ్య, బాపనపల్లి సుందర్, పాలేరు వెంకటేశ్వర్లు, బయ్యాసురేష్, గోసునాగేష్, ఎల్లంకి సాయికుమార్, గొట్టిపర్తి మదార్, మాలోత్ శంకర్ హరిఆనాయక్, తదితరులున్నారు.

## హమాలీ కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

గార్ల, ఆగష్టు5 (ప్రభాతవార్త):
అసంఘటిత రంగంలో పొట్టకూటి కోసం పనులు చేసుకుంటు జీవనంసాగిస్తున్న హోల్‌హమాలీ కార్మకులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్‌హమాలీ కార్మిక సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు భద్రత లేకుండా పనులు చేసుకుంటున్న హమాలీ కార్మకుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి విన్నవించడం జరిగినా ఇప్పటి వరకు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహస్తున్నారు. ప్రమాదవశాత్తు హమాలి కార్మికుడు చనిపోతే 6లక్షలు ఇవ్వాలని, 50యేండ్లు దాటిన హమాలీ కార్మికులకు నెలకు 5వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని, వ్యక్తిగతభీమా సౌకర్యం కల్పించాలన్నారు. అనేక సంవత్సరాల





నుండి పోరాడి సాధించుకున్న 44కార్మికుల చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు చట్టాలకు పరిమితం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల9, 10తేదిలలో దేశవ్యాప్తంగా మహపడవ కార్యక్రమంలో భాగంగా జనజాగరణ నిర్వహించడంలో హమాలీ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, లేనియెడలా రానున్న కాలంలో పెద్దఎత్తున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, సివిల్ సప్లై రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరస్వామి, జిల్లా అధ్యక్షులు రేకంశ్రీనివాస్, సర్వయ్య, రమేష్, ఇస్తారి, భిక్షం, సాయి, తదితరులున్నారు.

## మహబూబాబాద్ డిపో నుండి వయా గార్ల ఖమ్మంకు బస్సు సౌకర్యం

గార్ల, ఆగష్టు5 (ప్రభాతవార్త):
మహబూబాబాద్ డిపో నుండి వయా గార్ల దోర్నకల్ అమ్మపాలెం మీదుగా ఖమ్మం పట్టణానికి బస్సు సౌకర్యాన్ని సోమవారం నుండి ప్రారంభించనున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ జలగం విజయ్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లా కేంద్రం నుండి గార్ల మీదుగా ఖమ్మంకు బస్సు సౌకర్యం లేక ప్రవేటు వాహనాలను ఆశ్రయించి అనేక వ్యయ ప్రయసాలకు లోనవుతు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు విన్నపాలు చేయడం వలన బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మహబూబాబాద్ నుండి బస్సులు బయలుదేరు సమయాలు ఉదయం6.30గం., 10.45, మద్యాహ్నం 3.15, బయలుదేరి గార్ల నుండి ఖమ్మంకు 7.10గం., 11.25గం., సాయంత్రం 4గం.లకు, తిరిగి గార్ల నుండి మహబూబాబాద్‌కు ఉదయం9.40గం., మద్యాహ్నం 2గం.లు, సాయంత్రం 6.30గం.లకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు. బస్సు సౌకర్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు.

## లక్ష్మణ్ కుటుంబానికి చేయూత



మరిపెడ, ఆగస్టు05, (ప్రభాతవార్త)
ఈ నెల 2న రోడ్డు ప్రమాదంలో అనుమానాస్పదంగా మరణించిన కందుకూరి లక్ష్మణ్ కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.5వేల నగదును అతని తండ్రి మల్సూర్‌కు అందజేశారు. పేద కుటుంబానికి ఆర్థికసాయం చేసిన అబ్బాయిపాలెం అంబేద్కర్ యూత్ సభ్యులు అడగ్గానే ముందుకొచ్చి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రశంసించారు. యువజనసంఘం నాయకులు జినక నాగరాజు, సభ్యులు మనోజ్‌కుమార్, దిలీప్, ఉదయ్, రంజిత్, అరవింద్‌కుమార్, సన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్ట పరిహారం అందించాలి



మహబూబాబాద్, ఆగస్టు05, (ప్రభాతవార్త)
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 3501మంది రైతులకు చెందిన 5558ఎకరాల పోలాల్లో ఇసుకమెట వేసి పంటనష్టం జరిగిందన్నారు. పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20వేలు, ఇసుకమెట తొలగించడానికి ఎకరాకు రూ. 30వేల చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సునితమంగిలాల్, ధరావత్ వెంకటేష్‌నాయక్, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, కారంగుల శ్రీనివాస్, ఎల్లయ్య, భీమ, టి.ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, రాజు, నవీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి అందజేత





మహబూబాబాద్, ఆగస్టు05, (ప్రభాతవార్త)
సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్కూల్‌బ్యాగ్స్ శనివారం అందజేశారు. సేవాసంస్థ వ్యవస్థాపకుడు రత్న ప్రణయ్ మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. తన సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఇటీవలకాలంలో అనేకమార్లు రక్తదానం కూడా చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 560నోట్‌పుస్తకాలు, 40స్కూల్ బ్యాగులు అందజేశారు. గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేసిన సేవలకు అనేక అవార్డులు అందుకున్నాడు. ఉద్యోగం చేస్తూ సమాజ సేవలో భాగం అయినందున రత్నప్రణయ్‌కు పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజలకు ఎదోఒక సేవ చేయాలనే దృఢసంకల్పంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవ చేస్తున్నాడు. వెన్నపూసలాంటి మనసున్న రత్నప్రణయ్‌కి ప్రతి ఒక్కరు జేజెలు కొడుతున్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి మనసున్న మహోన్నత వ్యక్తిని చూసి ఆకర్షితులవుతున్నారు. తనను ఆదర్శంగా తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గండి ఆనందం, కమిటీ సభ్యులు సందీప్, నిఖిల్, నయిమ్, సుగుణాకర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పారిశుద్ధ్యంపై కళాజాతచే అవగాహన

గార్ల, ఆగష్టు5 (ప్రభాతవార్త):
గ్రామీణ ప్రాంతాలలో ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛా సర్వేక్షణ గ్రామీణ పారిశుద్యంపై ప్రజల భాగస్వామ్యం పెంచాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత కళాకారులు అశ్విని ఆధ్వర్యంలో చేపట్టిన కళాజాత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పరిసరాల పారిశుద్యం, వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరుబహిరంగ మలవిసర్జన నిషేదం, తడిపొడి చెత్త నివారణ, వంటి అంశాలపై కళాజాత కళాకారులు పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్, ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతు వాతావరణం, భూగర్భం కలుషితానికి కారకమైన ప్లాస్టిక్, వర్ధ్య పదార్దాలను వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించాలని కోరారు.

# రెవెన్యూలో అవినీతి లీలలు

## - వేర్వేరు సామాజిక వర్గాలకు వారసత్వ పట్టాలు

## - భర్త భూమి భార్యకు మారని పట్టాలు



**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త**

మండల రెవిన్యూ కార్యాలయంలో నూతన తహశీల్దార్ గా ముజాహిద్ భాద్యతలు స్వీకరించి రెండురోజులు గడిచింది. గతంలో తహశీల్దార్ చేసిన లీలలు మచ్చుకు ఒకటి వెలుగులోకి వచ్చింది. మండలంలో అత్యదిక శాతం ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడ ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర భూములు ఏవైనా ఒకరి పేరునుండి వేరొకరి పేరుతో పట్టాదారుగా మార్పిడి జరిగి పట్టాదారు పుస్తకం రావాలంటే అందుకు చాలా తతంగం ఉంటుంది. గిరిజనులకు మాత్రమే పట్టాదారుగా మార్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. గిరిజనేతరులకు అసలు పట్టాదారుగా మార్పులు జరగవని నిబంధనలు ఉన్నాయి. మొద్దులగూడెం, నాయుడుపేట రెవిన్యూ గ్రామాలలో పట్టాదారు పాస్‌బుక్‌ల విషయంలో ఇటీవల గోల్‌మాల్ జరిగినట్లు సమాచారం. మొద్దులగూడెంకు చెందిన ఓ గిరిజనేతరుడు తన భార్యకు తన వ్యవసాయ భూమిని వారసత్వంగా పట్టాదారు చేయమని అడిగితే గత తహశీల్దార్ కుదరదంటూ సమాధానం ఇచ్చినట్లు ఆవేధన చెందారు. మరొక భాదితుడి దమ్మపేటకు చెందిన వ్యక్తి ఖాస్రా పహణీలో తన తండ్రి పేరున ఏజెన్సీ గ్రామంలో ఉన్న వ్యవసాయ పట్టా భూమిని వారసత్వంగా తన కుటుంభసభ్యుల పేరుతో మార్పిడి చేయాలని, ప్రస్తుతానికి అట్టి భూమిని గిరిజనేతరుడి కబంధహస్తాలలో నకిలీ పాస్‌బుక్‌లతో చెలామణి అవుతున్నారని ఆవేధన చెందినా ప్రయోజనం లేదు. కోర్టులను ఆశ్రయించాలని సమాధానం ఇచ్చినట్లు భాదితుడు పేర్కొన్నాడు. రెవిన్యూ మెజిస్ట్రేట్ అందునా సబ్ రిజిస్ట్రార్ అధికారాలు కలిగి ఉండి ఎవరి భూమి ఎవరికి సంక్రమించింది...? ఎలా సంక్రమించింది...? ఎప్పుడు ఇసి మారింది....? ఎవరు రిజిస్ట్రర్ చేశారు....? అసలు పట్టాదారుగా ఏజెన్సీ గ్రామాలలో 1/70లో మార్పులు జరుగుతాయా...? లేదా...? జరిగితే అందుకు సంబందించిన రెవిన్యూ డాక్యుమెంట్స్ అన్నీ సక్రమంగానే ఉన్నాయా...? అనే విషయాలు పరిశీలన చేసే అధికారం సదరు అధికారికి ఉంటుందా..? ఉండదా..? అనే అనుమానాలు రైతులలో చర్చనీయాంశంగా మారాయి. స్థానికంగా ఇద్దరు రైతుల మధ్యన వచ్చిన రికార్డులలో వ్యత్యాసాలను పరిశీలన చేయలేరా...? అని బాదితుడు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిదానికి కోర్టులకు వెళ్ళాలంటే న్యాయస్థానాలేమైనా ఉచిత సేవలందిస్తుందా...? అంటూ స్థానిక బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**వేర్వేరు సామాజిక వర్గాలకు వారసత్వ పట్టాలు :.**

వారసత్వ పట్టాలు ఒక కుటుంభ యజమాని తన మరణానంతరం వారి కుటంభసభ్యులకు లేదా, వారి ఆమోదం తెలిపిన వారికి, లేదా కుటుంభ సభ్యుడు బ్రతికి ఉండగానే వాటాలు పంపిణీ క్రమంలో, తన భార్యా పిల్లలకు వారసత్వం సంక్రమించే హక్కులు ఉన్నట్లు తెలుస్తుంది. అదీ కూడా పూర్తిగా న్యాయవాదులచేత వంశవృక్షం దృవీకరణ, గ్రామస్తుల వాగ్మూలాలు ఇలా కొన్ని నిబంధనలు తప్పనిసరి. పైగా వారసత్వ పట్టాకోసం తప్పనిసరిగా మీ సేవా కేంద్రాల వద్ద ఆన్‌లైన్ ధరఖాస్తు చేయాలి. వాటిని సంబందిత క్రింది స్థాయి అదికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి. గ్రామస్థుల స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉంది. ఇదేమీ లేకుండానే తాజాగా క్రయ విక్రయాలు జరిగిన రెండు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన వారికి తాజాగా గతంలో పట్టాలు వచ్చాయి. అదెక్కడో కాదు .పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన నాయుడుపేటలో ఇద్దరు గిరిజనేతరుల మధ్యన జరిగిన వ్యవసాయ భూమికి వారసత్వ హక్కులు కల్పిస్తూ తెలంగాణ పట్టాదారుగా పాస్‌బుక్‌లు మంజూరుచేశారని ఆరోపణలు వస్తున్నాయి. అందుకు రికార్డు పరమైన ఆధారాలు కూడా మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సేకరించారు. ఎన్ని లక్షలు చేతులు మారితే ఈ పట్టామార్పిడి వ్యవహారం జరిగిందో ఉన్నతాధికారులే నిగ్గుతేల్చాలి. గండుగులపల్లి గ్రామానికి చెందిన ఓ గిరిజనేతరుడు ఏజంట్ గా ఉండి ఈ వ్యవహారాన్ని మూడవకంటికి తెలియకుండా చేసినట్లు సమాచారం. జిల్లా స్థాయి ఉన్నతా ధికారులు రెవిన్యూ రికార్డులు పరిశీ లన చేస్తే మరెన్నో అవినీతి వ్యవహారాలు బయల్పడే అవకాశం ఉంది.

రెవిన్యూఇనస్పెక్టర్ వెంకటేశ్వరరావుని వివరణ కోరగా కొన్ని సందర్భాల్లో తన ప్రమేయం లేకుండానే జరిగిందేమో, తనకేమీ తెలియదంటూనే ఒక సారి పరిశీలిస్తామన్నారు.

# అశ్వారావుపేట




## సీసీ రోడ్లు పోశారు .. మొరం పోయడం మరిచారు ?

**దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే మెచ్చా సీసీ రోడ్లుకు రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి చేయాలన్న ఆయన సంకల్పం అరకొరగానే మిగిలిపోయిందని చెప్పవచ్చు. దమ్మపేట గ్రామంలోని అర్బన్ కాలనీ, మోడల్‌కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్, ఏఇ, డీఈలు ఇ ష్టారాజ్యంగా సీసీ రోడ్లకు ఇరుపక్కలా మొరం తోలకుండా గాలికి వదిలేశారు. గత వారం పది రోజులుగా కురిసిన వర్షాలకు ప్రజలకు అనేక ఇబ్బందులకు గురయ్యారు. లక్షలు వెచ్చించి రోడ్లు నిర్మించినప్పటికీ సీసీ రోడ్లు ఉపయోగం లేకుండా పోయాయి. రోడ్లకు ఇరువైపులా మొరం పోయకపోవడంతో ట్రాక్టర్లు, వాహనాలపై ప్రజలు ప్రయాణించాలనే నానా ఇబ్బందులు పుడుతున్నారని ఆయా కాలనీల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సీసీ రోడ్లకు ఇరువైపులా మొరం పూర్తి స్థాయిలో పోసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రజల ఇబ్బందులు గమనించి సంబంధిత అధికారులు పర్యవేక్షించి ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయా కాలనీల ప్రజలు కోరారు.

**పీఆర్ ఏఇ వివరణ :** పీఆర్ ఏఇ శ్రీధర్‌ను ప్రభాతవార్త సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా మట్టి తోలలేదని అడుగగా, గ్రావెల్ తోలకాలకు పర్మిషన్ దొరకలేదని, గత రెండు రోజుల క్రితం గ్రావెల్ తోలడానికి పర్మిషన్ తీసుకున్నామని, సీసీ రోడ్లకు ఇరువైపులా మొరం ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

## కుటుంబలో ఒకరికే రుణమాఫీ

**దమ్మపేట ఏజెన్సీ,ఆగస్టు 05, ప్రభాతవార్త:**



కుటుంబంలో ఎంత మందికి లోన్ ఉన్నా ఒక్కరికే రుణ మాఫీ అవుతుందని ఎస్‌బిఐ మేనేజర్ సైదులు తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పై విధంగా తెలిపారు. 11-12-2018 వరకు బ్యాంకులో అప్పు ఉన్న రైతులకు మాత్రమే రుణ మాఫీ వర్తింస్తుందన్నారు. రైతులకు రూ. 1 లక్ష పైన అప్పున్నా రూ. 1 లక్ష వరకే రుణ మాఫీ అవుతుందన్నారు. 11-12-2018 వరకు రూ 70 వేలు అప్పుడు ఉండి ప్రస్తుతం అప్పు రూ. 1 లక్ష ఉన్న వారికి కూడా కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ ఉంటుందని, నిబంధనల ప్రకారమే రుణమాఫీ అవుతుందని, రెన్యువల్‌కి, రుణ మాఫీకి ఎటువంటి సంబందం లేదని, 2018 తరువాత అప్పుని రెన్యువల్ చేసుకున్నా అప్పు మొత్తం కట్టినా, లోన్ మాఫీ చేసుకున్నా నాటికి బ్యాంకులో ఎంత ఉంటే అంతే రుణ మాఫీ అవుతుందని తెలిపారు. ఇప్పటికే కొంత మంది రైతుల ఖాతాలలో రూ. 50వేలు జమయ్యాయని, పూర్తి స్థాయిలో రుణ మాపీ అవుతుందని మేనేజర్ తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంత రైతులకు తనఖా రుణాలు

**దమ్మపేట ఏజెన్సీ,ఆగస్టు 05, ప్రభాతవార్త:**



గత మూడేళ్లగా ఏజెన్సీ ప్రాంతం లోని రైతులకు వ్యవసాయ , విద్య రుణాలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వర రావు అన్నారు. ఈ ఇబ్బందులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి , రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అ శ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై ధరణీ పోర్టల్‌లో బ్యాంకు తనఖా ఆప్షన్ క ల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుండి ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ భూములకు తనఖా ద్వారా ఆయా రైతులకు వ్యవసాయ, విద్య రుణాలకు అవకాశం కల్పించారని అన్నారు. బయట అధిక వడ్డీలు తెచ్చుకునే పరిస్థితి ఇక రాదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటింటి ప్రచారంలో పూజ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

మండలంలోని కుడుములపాడు గ్రామంలో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామాల్లోని ప్రజలకు కాంగ్రెస్ మానిఫెస్టోను వివరించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాద్యక్షులు బూసి పాండురంగ, శివరాసి సురేష్, తమ్మిశెట్టి పోసి, బషీర్, బంగారం, జెట్టి లక్ష్మయ్య, ముత్యాలు, మహేష్, శ్రీను, సంతోష్, మహాలక్ష్మి, దుర్గమ్మ, పాపమ్మ, సీత, పెంటమ్మ, నిర్మల, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 31వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం పెడచెవిన పెడుతూ పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే మా మొక్క న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు అశ్వారావుపేట బులియన్ మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్యాహ్నం బోజనాలను ఏర్పాటు చేశారు. భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల కార్మికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేటలో ఇంటింటికి మొక్కలు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

హరితహారం కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిదిలో శనివారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీ పరిదిలోని ప్రతీ ఇంటికి ఆరు చొప్పున మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మొక్కలు పంపిణీ చేసి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మొక్కల పెంపుదలకు కృషి చేస్తుందని అన్నారు ఇందులో భాగంగా రాష్ట్రంలో అడవుల శాతం పెరుగుతుందని తద్వారా భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందనుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుండి గాలికుంటు నివారణ టీకాలు

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని గ్రామాల్లో 7వ తేదీ సోమవారం నుండి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారిని స్వప్న పేర్కొన్నారు. శనివారం పశువైద్య కార్యాలయంలో సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గేదెలు, ఆవులు, ఎడ్లు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువైద్య బృందం గ్రామాల్లో తిరిగి వేయనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# ఉచిత పశువైద్య శిబిరం

**-రిలయన్స్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీకాలు, మందులు పంపిణీ**

*మునుగోడు ఆగస్ట్ 5 ప్రభాతవార్త*

జిల్లా పశు సంవర్ధకశాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు రత్తిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధకాధికారి డాక్టర్ ఎన్.వెంకన్నహజారై మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో పశువులలో దోమవ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.ఆ వ్యాధి పశువులకు వస్తే పశువులు మరణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని నివారణకు దోమవ్యాధి నిరోధకటీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. పశువులలో వచ్చే గర్భకోశానికి సంబంధించిన వ్యాధులు, చూడి పరీక్షలు, పొదుగువాపు వ్యాధికి సంబంధించిన చికిత్సలు మరియు దోమ(హెచ్ఎస్ వ్యాక్సిన్) నిరోధక టీకాలను పశువులకు వేయడం జరిగిందన్నారు. మేకలు, గొర్రెలకు, బ్లూటంగ్ టీకాలు, పోషక మందులు ఇచ్చారు. ఈ శిబిరంలో దాదాపు 40మంది రైతులకు సంబంధించి 125 పశువులకు మరియు 350 గొర్రెలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ జె.శ్రీశరణ్ మాట్లాడుతూ పాడి రైతులు ఈ వర్షాకాలం సమయంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా సరైన సమయంలో టీకాలు వేయించుకొని పశు సంపదను రక్షించుకోవాలని తెలియజేశారు. వీటితోపాటు రైతులు పశువులలోగానీ, వ్యవసాయం గురించి గానీ అలాగే వాతావరణం గురించి తెలుసుకోవడానికి రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీనెం.1800 419 8800కి ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పశువైద్యసిబ్బంది, రాధిక, గోపాలమిత్ర సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది ఎన్.జగన్ పాల్గొన్నారు.



## నేడు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడి ప్రమాణస్వీకారం

*వైరా,ఆగస్ట్05,ప్రభాతవార్త:*



వాసవి కళ్యాణ మండపం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త సాకేత్ హాస్పిటల్ నిర్వాహకులు, లయన్స్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆదివారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేయనున్నారు. డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తితో పాటు వాసవి కళ్యాణ మండపం నూతన కార్యవర్గం సభ్యులు అందరూ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొననున్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

*మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త*



ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు రెండవ వారంలో హైద్రాబాద్‌లో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని గడ్డివర్తి జానకిరామయ్య చౌదరి, కందుకూరి సోమన్న, బోడ సునీల్ పిలుపునిచ్చారు. విశ్వరూప మహాసభ విజయవంతానికై ఈ నెల 17న మండల కేంద్రంలో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా తిరుమలేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్గీకరణ సాధనే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ దాన్ని సాధించే వరకు విశ్రమించకుండా పోరాటం సాగిస్తుందని తెలిపారు. వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టి ఆమోదించేలా ప్రతిపక్ష పార్టీలు చొరవ చూపాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. వర్గీకరణ లేకపోవడంతో మాదిగ విద్యార్థులకు విద్య, ఉద్యోగ రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి కొమిరి స్వామి మాదిగ, పోలేని యాదయ్య, ఇరిగి శ్రీశైలం, మడపు శ్రీనివాస్, గ్యార శ్రీనివాస్, ముదిగొండ రమేష్, రవి, వడ్డే రంజిత్, మహేష్, అనిల్, బన్నీ, జిల్లా శివ, బుషిపాక నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విలువలు, నిబద్ధతకు సేవలకు మరోపేరు బోడేపూడి



*వైరా,ఆగస్ట్05,ప్రభాతవార్త:*

రాజకీయ విలువలు, నిబద్ధతకు, ప్రజాసేవకు మరోపేరు బోడేపూడి వెంకటేశ్వరరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు గ్రామంలో అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు 26వ వర్ధంతి బోడేపూడి స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడేపూడి చిత్రపటానికి ఇమ్మడి వీరభద్రం పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి గుమ్మా నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు, మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ పేదరికంలో పుట్టి పాలేరుగా జీవితం ప్రారంభించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై కొరియర్‌గా పనిచేశారని అన్నారు. రాజకీయాలకతీతంగా ఇతర వర్గాల పార్టీల ఆదరాభిమానాలు పొందిన ప్రజల మనిషి బోడేపూడి అన్నారు. దేశంలో మతోన్మాద కార్పొరేట్ శక్తుల రాజకీయాల అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ పౌరులు కర్తవ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెంపాటి రామారావు, సీనియర్ నాయకులు సంక్రాంతి కృష్ణమూర్తి, సత్యనారాయణ, దేవబత్తిని నర్సింహారావు, కిన్నెర మోతీ, గొర్ల లక్ష్మయ్య, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, మల్లెంపాటి ప్రసాద్, చిత్తారు మురళి, సామినేని గోవిందరావు, మహేష్, జ్యోతి, శకుంతల, విజయలక్ష్మి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె


*మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త*




సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గత 31 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున మంత్రులు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, ఒంపు ముత్యమ్మ, జిల్లా అమృత హోలీ, అంజమ్మ, ఊరిపక్క వెంకటయ్య, బడే లక్ష్మీకాంత్, సిలివేరు వెంకటయ్య, సిలివేరు మహేష్, రాజునాయక్, మాదుగుల శ్రీను, ఊరిపక్క భిక్షమయ్య, గ్యార యాదగిరి, కటికల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

*మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త*



దళితుల ఆర్థికాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేసి నిరుపేదలైన అర్హులకు న్యాయం చేయాలని బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో శనివారం ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా ఉపాధ్యక్షుడు గ్యార గోపాల్ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, జిల్లా కలెక్టర్ల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి అర్హులైన దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా నాయకులు గ్యార యాదగిరి, గొట్టముక్కల దేవేందర్, ఇదా మధు, బీర శంకర్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద భాదితులను తక్షణం ఆదుకోవాలి

**నాంపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త** వరద భాదితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వరద భాదితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద సాయాన్ని రూ.2 వేల కోట్లకు పెంచాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వరద భాదితులను ఆదుకోవాలన్నారు. వరద నష్టానికి కేబినెట్‌లో ప్రకటించిన రూ. 500 కోట్లు ఏ మూలకు సరిపోవని ఆయన విమర్శించారు. జాతీయ విపత్తు నిధులు విడుదలయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. వరద భాదితులను కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి: విజయబాయి

*వైరా,ఆగస్ట్05, ప్రభాతవార్త:*



వైరాలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు 31 రోజులుగా చేస్తున్న సమ్మెకు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయబాయి, బొర్రా రాజశేఖర్ మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ వనయవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య, దార్న రాజశేఖర్, ఫణితి సైదులు, పంది సైదులు, సయ్యద్ అన్వర్, షేక్ అన్వర్, గరిడేపల్లి కిషోర్, కిట్టు, సన్నీ, ఆరిఫ్ పాషా, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:*



గత 33 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలుగా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నటువంటి వారిని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లుగానే వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు అతి తక్కువ వేతనంతో సంవత్సరాలు తరబడి ప ని చేస్తున్నటువంటి వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలన్నారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని, మినీ అంగన్‌వాడీ టీచర్లను టీచర్లగా గుర్తించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీర య్య అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టే సత్తుపల్లిలో వేల కోట్ల విలువ చేసే భూమిని రైతులు సింగరేణికి త్యాగం చేశారని, కేంద్ర ప్రభుత్వం సింగరేణిని వేలం పేరుతో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సింగరేణిని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ఆలోచనను విరమించే విధంగా కేంద్ర ప్రభుత్వం వేలాన్ని ఆపాలని ఎమ్మెల్యే సండ్ర అసెంబ్లీలో కోరారు. అదే విధంగా తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో పామాయిల్ పంట సాగుపై రైతులు మక్కువ చూపిస్తున్నారని అన్నారు. ఈ పామాయిల్‌కు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రికవరీ పేరుతో రూ. 13,346 ఉండాలని నిబంధన పెట్టడం జరిగిందని, ఈ కేంద్ర ఫాలసీ వల్ల తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశంలో ఆయిల్ ఫామ్‌లు సాగు చేస్తున్న రైతులందరికీ ఇబ్బందిగా ఉంటుందని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటం విస్తృతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అసెంబ్లీలో కోరారు. పామాయిల్ పంట టన్ను ధర రూ. 15 వేలు నికరంగా ఉండే విధంగా చేసి రైతులను ఆదుకోవాలని, గతంలో టన్ను ధర రూ. 20 వేలు చెల్లించి మరియు తగ్గుతూ, పెరుగుతూ వచ్చిందని, ఇలా కాకుండా స్టాండెట్‌గా టన్ను ధర రూ. 15 వేలు నికరంగా ఉండే విధంగా ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు.

# చట్టాలు, హక్కుల పట్ల అవగాహన ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి



*సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:*

చట్టాలు మరియు హక్కుల పట్ల మహిళలు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి అన్నారు. సత్తుపల్లి సివిల్ జడ్జి భవన్‌లో శనివారం " చట్టాలు ... మన హక్కులు .. వినియోగదారుల హక్కు హ్యూమన్ రైట్స్ " అనే అంశం పై జరిగిన సదస్సులో సివిల్ జడ్జి అరుణ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులు చట్టాలు, పర్యావరణ పరిరక్షణ, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలణ, గృహ హింస, మహిళా చట్టాలు తదితర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె వివరించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తండా ఉండాలని,




పిల్లలకు పాఠశాలలకు వెళ్లిన వచ్చిన తరువాత వారిని ఇంట్లో ఖాళీగా ఉంచకుండా ట్యూషన్లకు పంపడం మంచిదన్నారు. పిల్లలు ఇంట్లో ఉన్న సమయంలో ఎక్కువ సేపు వారితో గడపాలని, వారిని ఒంటరిగా వదిలేస్తే వారు వేరే వ్యాపకాలకు అలవాటు పడే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా వారిని సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, ఒక వేళ అవసరం అనుకుంటే ఫోన్ అరగంటకు మించి ఎక్కువ సేపు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు బి.దాసు, ఏపీ హైకోర్టు న్యాయవాధి, ఫౌండేషన్ బాధ్యులు అయ్యప్ప అరుణాచల్ మాట్లాడుతూ సమాచార, వినియోగ దారుల చట్టాలు, గృహహింస, బాల కార్మికుల గురించి వివరించారు. ఈ సదస్సులో బార్ అ సోయేషన్ అధ్యక్ష్య కార్యదర్శి పి. శ్రీనివాసరావు, బొర్రా వెంకట్రావు, లాయర్ వెంకటేశ్వరరావు, ఫౌండషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.రుక్మిణి, మంచు కిరణ్, జిల్లా బాధ్యులు పామర్తి మంగయ్య, ఏపీ కో ఆర్డినేటర్ రామకృష్ణ, గ్రామ దీపికలు రత్నకుమారి, సరోజిని, చాంద్‌బీ, రత్నకుమారి, సీసీలు, ఎంఎస్‌లు, ఈవోలు, సీవోలు పాల్గొన్నారు. సమావేశ అనంతరం జడ్జి అరుణ కుమారితో పాటు హ్యూమన్ రైట్స్ చైర్మన్ దాసు, ఖమ్మం ( పెసిడెంట్ రుక్మిణినిలను ఘనంగా సన్మానించారు.

# అన్నదానం నిర్వహించడం అభినందనీయం



*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*

అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి గత రెండు నెలలుగా నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని తల్లాడ డిసిసిబి మేనేజర్ పి. రమ్యశ్రీ కొనియాడారు. శనివారం కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అన్నా దానాలలో కంటే అన్నదానం నిజమైన సేవకు నిదర్శనమన్నారు. వివిధ కార్యకలాపాలపై ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నటువంటి పేద ప్రజలకు ఇది ప్రయోజకకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి అధ్యక్షులు, మధ్యాహ్న భోజన కార్యక్రమ నిర్వాహకులు మోదుగు ఆశీర్వాదం, కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి కాంపెల్లి రాము, బోనాసి శ్రీనివాసరావు, గొల్లమందల వాసు, మేడి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి

*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*



తల్లాడ ఎంపిడిఓగా కొండపల్లి శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. తల్లాడలో ఎంపిడిఓగా పనిచేసిన బి. రవీంద్రారెడ్డి ఖమ్మం రూరల్ మండలానికి బదిలీ కాగా, ఆయన నుండి శనివారం ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న కొండపల్లి శ్రీదేవి ఎంపిడిఓ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డికి సిబ్బంది వీడ్కోలు పలికి శ్రీదేవికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరంరాజుకు నివాళులు



*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ నాయకులు సరికొండ వీరంరాజు చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. వీరంరాజు వర్ధంతి సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సరికొండ నరేష్ రాజు, ఎండి. బహదూర్, నున్నా శ్రీను, టి. యుగంధర్, పలువురు పోలీస్ అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు నివాళులర్పించారు. ఆయన కుమారుడు అప్పలరాజును, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతిను, వీరంరాజు సతీమణి రమణమ్మలను పరామర్శించారు.

---




# విద్యార్థులకు రాగి జావ సామగ్రి పంపిణి



*పెనుబల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు రాగి జావ సామాగ్రి పంపిణీ చేసినట్లు ఎంఈఓ సిహెచ్. వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సోమవారం నుండి ఉదయం బడికి రాగానే రాగి జావ తయారుచేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుపేద పిల్లలు ఆకలి బాధపడకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం తయారుచేసే కార్మికులకు నూతన వస్త్రాలు ప్రధానం చేశారు. వియం. బంజర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు, వై. శ్రీనివాస్, సిఆర్‌పిలు ప్రకాష్, నిర్మలా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మోటపోతుల కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రాగమయి

*కల్లూరు, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన మోటపోతుల రాధాకుమారి దశ దిన కర్మకు శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. రాధాకుమారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా రంగా, కుక్కా రానా, కాటపనేని వీరభద్రరావు, చీపు అనంతరాములు, పర్స వెంకటేశ్వర్లు, పరిగడుపు ముత్తారావు, దామాల సురేష్‌బాబు, నల్లగట్ల పుల్లయ్య, కిషోర్, పోతురాజు, ఫకృద్దీన్, తమ్మిశెట్టి గణేష్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా, క్రీడా సామగ్రి పంపిణి

*కల్లూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త*



కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్ నందుగల కలాలవాడ స్కూల్‌లోని విద్యార్థు లకు శనివారం చిత్తలూరి నిఖిల్ సాయి అకాష్, చారుగుండ్ల అచ్యుత్ పుట్టిన రోజు సందర్భంగా సుమారు రూ. 10 వేలు విలువచేసే పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జేసి చలువాది నగేష్, ప్రెసిడెంట్ దారా సురేష్, సెక్రటరి లంకా అప్పల్నాయుడు, ట్రెజరర్ రాయల సత్యనారా యణ, చారుగుండ్ల అచ్యుత్, చిత్తలూరి శశి, గుర్రం శ్రీను, నాగుబండి శ్రీను, శర్మ, నరసింహారావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



*కల్లూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త*

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మండల పరిధిలోని చంద్రుపట్ల, పేరువంచ సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్లు జొన్నలగడ్డ సుజాత, భవాని ఆధ్వర్యంలో కేంద్రాలలో శనివారం నిర్వహించిన తల్లి పాల ప్రాముఖ్యతను వివరిం చారు. ఈ కారక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి


మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సిలివేరు ముత్తయ్య, పుల్లమ్మ దంపతులు శుక్రవారం మర్రిగూడ నుండి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా వెనుక నుండి వచ్చిన డిసిఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్ ఉస్మానియాకు తరలించారు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన పుల్లమ్మ(58) చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముత్తయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆయనకు ఉస్మానియా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:



టిపిసిసి ఆదేశాలమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లడానికి సిద్ధం అవుతున్న కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలను శనివారం చండూ రు మండల పరిధిలోని పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరి బాబు, పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్,పన్మాల లింగయ్య, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్,జావేద్, సర్వాచారి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీలు జన్ను, సురేష్, కర్నాటి శ్రీను, దేవా, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎండి.సలీంలు ఉన్నారు.

## ఫిట్‌నెస్‌లేని స్కూల్ బసులపై చర్యలేవి

చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:



ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతున్న స్కూల్ బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్లపై మండల విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంతకు మందే మండల విద్యాధికారికి ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ తరుపున వినతి పత్రం ఇచ్చినప్పటకీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసు కోలేదని వాపోయారు. మండలంలోని నాగార్జున గ్రామర్ స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుపుతూ ఉంటడంలో బస్ పాడైపోగా, విద్యార్థులను తుఫాన్ వ్యానులో ఇరుకు ఇరుకుగా కూలీలను తరలించినట్లుగా పాఠ శాలకు తీసుకెళుతున్నారని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మండల విద్యాధికారి స్పందించి వెంటనే ప్రైవేట్ పాఠశాలల పర్మిషన్‌లు, బస్ ఫిట్‌నెస్ లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నకిరేకల్, ఆగస్ట్ 05 ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియల్ డిస్ట్రిక్ట్ 320ఇ ఆధ్వర్యంలో నకిరేకల్ గ్రామ మొదటి సర్పంచ్ పన్నాల పుల్లారెడ్డి పేరున ఆయన మనవడు పన్నాల నర్సింహ్మారెడ్డి సహకారంతో 900మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఫ్ సిహెచ్ వి శివ ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, చార్టర్ ప్రెసిడెంట్ యానాల రజిని కాంత్, సభ్యులు శాంతయ్య, సత్యనారాయణ, రవీందర్‌రావు, రావి రాల అశోక్, మారిడి చంద్రశేఖర్‌శెట్టి, కృష్ణమూర్తి, రామ్మోహన్‌రావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నర్సింహ్మా, కందాళ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి యన్నం శ్రీనివాస్, ప్రేమ్‌నాథ్, నారాయణరెడ్డి, పెద్ద శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ఇటీవల జోరుగా కురిసిన వర్షాలు, పాలేరు వాగు వరద వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రామచంద్రాపురం గ్రామంకు చెందిన భాదిత రైతులు కాసాని బడేమియాగౌడ్, దిద్దేల గోపాలరావు, తోటపల్లి కమలమ్మ, నెమలి అర్జున్, కాసాని శ్రీను, విద్యుల బాబు, బిక్షం, వీరబాబు, నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడారు. పాలేరు ఏటి వాగు ఒడ్డున ఉన్న చెరుకు, వరి పొలాలు, కరెంట్ మోటార్లు, వైర్లు, స్దంబాలు వరద నీటిలో కొట్టుకుపోయాయని వారు చెప్పారు. పొలాలలో ఇసుక మేట బాగా వేసాయని వారు చెప్పారు. దీని వలన తమకు ఎంతో నష్టం కల్గిందని వారు చెప్పారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా



కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ కోరారు. హర్చింద్రాపురం మినీ అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వి.లలితమ్మ, ఎఎన్ఎం ఎస్.రమాదేవి ప్రసంగిం చారు.తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అన్నారు.పుట్టిన బిడ్డకుఆరు నెలలు పాటు తల్లిపాలే ఇవ్వాలని,ఏడవ నెల నుండి అనుబంధా హారంతోపాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని కోరారు.తల్లులుఆ సమయంలో పోషకాహారం తీసుకోవాలని అన్నారు.ఐసిడిఎస్ సేవలను వినియోగించుకోవాలని,ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన సమయంలో ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ భారతి, అంగన్‌వాడి టీచర్ కాంతి పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఆదివాసీ చైర్మెన్ శివాజీ మోర్గేని కలిసిన ప్రవీణ్‌నాయక్

కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి ఆదివాసీ చైర్మెన్ శివాజీ మోర్గేని కామేపల్లి జడ్‌పిటిసి సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ ఏఐసిసి కార్యాలయంలోని వారి చాంబర్‌లో శనివారం కలిశారు. గిరిజనులు కలిసి కట్టుగా జీవనం సాగిస్తున్నారని బిజెపికి చెందిన సోయం బాబురావు రెండు తెగల మధ్య చిచ్చుపెడుతున్నారని తెలిపారు. .హక్కుల కోసం ఇరుతెగల వారు పోరాడే విధంగా చైతన్యవంతుల్ని చేసేలా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకవెళ్లాలని కోరారు.

## గేదెల కోసం రైతులు పంచాయితీ కార్యాలయాన్ని సంప్రదించండి

కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామ పంచాయితీ బందెల దొడ్డిలో 2గేదెలు, 2దూడలు ఉన్నాయని వాటికి సంబంధించిన వారు గ్రామ పంచాయితీ కార్యాలయంను సంప్రదించాలని సర్పంచ్ కోడెం సులోచన, పంచాయితీ కార్యదర్శి రవిలు శనివారం కోరారు.సోమవారం వాటికి వేలం వేయాలని పంచాయతీ పాలకవర్గం నిర్ణయించిన్నట్లు తెలిపారు.వేలంలో షెడ్యూల్ తెగకు చెందిన వారు మాత్రమే పాల్గొనుటకు అర్హులని వారు తెలిపారు.




## సామాన్యుల రాజకీయ వేదిక ఆప్: నల్లమోతు

నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



సామాన్యుల రాజకీయ వేదిక ఆమ్ ఆద్మీ పార్టీ అని ఆపార్టీ తెలంగాణ కోర్కకమిటీ సభ్యులు, జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమలరావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు ఎన్నికల కార్యాలయంను ఆయన ప్రారంభించారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో నల్లమోతు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అవినీతి రాజకీయాలకు చరమగీతం పాడి సామాన్యుల రాజకీయ శక్తిగా ఆమ్ ఆద్మీ పార్టీని ముందుకు తీసుకు రావలసిన అవసరం వచ్చిందని ఆయన చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదాలో తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల బరిలో నిలవబోతోందని అన్నారు. కేంద్ర, ర్యాష్టంలోని పాలకులుఐదేళ్ళునిలువునా దోచుకుని, దాచుకున్న సొమ్మును ఎన్నికలలో గెలవాలని పోటీ పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రజలు తాత్కాలిక ప్రయోజనాలు ప్రక్కన పెట్టి భవిష్యత్ తరాల కోసం ఓటు వేయాల్ని అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన పలువురు యువకులకు ఆప్ నేత తిరుమలరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## దరఖాస్తు చేసుకున్న బిసిలు అందరికి రుణాలు ఇవ్వాలి

నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



ధరఖాస్తు చేసుకున్న బిసిలు అందరికి రుణాలు ఇవ్వాలని బిసి జేఏసి పాలేరు నియోజ కవర్గం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం బిసి జేఏసి నేలకొండపల్లి మండల సమావేశం సంఘం నాయకుడు దేవరశెట్టి రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వం బిసి భవనంను నిర్మించాలని ఆయన కోరారు. అనంతరం నేలకొండపలి ్ల మండల బిసి జేఏసి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడుగా తోగాటి నాగాచారి, ప్రధాన కార్యదర్శిగా పిట్టల సూరిబాబు, ఉపాధ్యక్షులుగా జడ కోటేశ్వరరావు, తడిమల్ల ఉపేంద్రాచారి, సహాయ కార్యదర్శిగా బండి బ్రహ్మం ఎన్నికైనారు. ఈ సమావేశంలో బిజేపి మైనార్టీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, పలువురు బిసి జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి

నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమలరావు డిమాండ్ చేసారు. శనివారం నేలకొండ ́పల్లి ్ లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరవదిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని ఆయన సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ సందర్బంగా తిరుమలారావు మాట్లాడుతూ డిల్లీ ప్రభుత్వం మాదిరిగా పారిశుద్ధ్య కార్మికులను తెలంగాణ ప్రభుత్వం గౌరవించాలని ఆయన చెప్పారు. ఉద్యోగులు అందరిలో సమాజాన్ని శుభ్రం చేసే కార్మికులే అతు య్తత్తమమైన పని విధానంగా డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ భావించారని ఆయన అన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికులకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారని ఆయన చెప్పారు. పారిశుద ్్య కార్మికులు వాడే చీపురును ఆప్ పార్టీ గుర్తుగా చేసుకుని వారినే ప్రమాణ స్వీకారంకు ఆహ్వానించిన విషయంను ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆప్ నాయకులు, పారిశుద్ ్్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పోలీస్ అధికారులతో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాటిల్ వసంత్



హాజరైన పోలీస్ అధికారులు

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**
జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ఆధ్వర్యంలో పోలీస్, ఫారెస్టు, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులకు వాళ్ల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులలో కేసు ప్రాపర్టీ డిపాజిట్ వెను వెంటనే డిపాజిట్ చేయాలని, పాత కేసులను త్వరితగతిన విచారించేందుకు సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వద్ద ప్రవేశపెట్టాల్సిందిగా సూచించారు. ఎక్సైజ్ కేసులలో, గంజాయి కేసులలో వారెంట్‌లను అమలు పర్చాలని సూచించారు. వారెంట్లు అమలు కానీ పరిస్థితుల్లో జమాన దారులకు నోటీసులు ఇచ్చి కోర్టుకు రప్పించాలని ఆదేశించారు. న్యాయమూర్తులు ఎం.శ్యాంశ్రీ, భానుమతి, ఆడెపు నీరజ, బత్తుల రామారావు, ఏ.సుచరిత, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సీఐలు కరుణాకర్, తోగేటి రమేష్, మురళీ, భద్రాచలం జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, ఇల్లెందు జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఫారెస్టు రేంజ్ అధికారులు ఉమా, అనీల్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రసాదరావు, సురేష్, ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లా, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్లు సయ్యద్ షాహినా, జే.ప్రవీణ్, కే.సుమన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పర్ణశాలను సందర్శించిన హై కోర్టు జడ్జి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెంమండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం పర్ణశాలను హై కోర్టు జడ్జి లక్ష్మణ్ కుటుంబసమేతంగా సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు హై కోర్టు జడ్జిని దేవాలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. శ్రీసీతారామచంద్రస్వామి వారికి కుటుంబసభ్యులతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని దేవాలయ అధికారులు జడ్జీకు వివరించారు.

## రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి నేడు శంకుస్థాపన

**కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**
భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ సహా దేశ వ్యాప్తంగా 508 అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధికి ఆదివారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిమోట్ వీడియో లింక్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో భద్రాచలం రోడ్ స్టేషన్‌లో ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటారని అధికారులు తెలిపారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**





నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఆర్ఎఫ్ ఫోర్స్

**భద్రాచలం / కొత్తగూడెం క్రైం ప్రభాతవార్త:**
వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు విపత్కర పరిస్థితులలో సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్) బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ వెల్లడించారు. అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాల బారిన పడిన వారిని రక్షించేందుకు జిల్లా పోలీసు శాఖలో పనిచేసే 18 మందికి ప్రత్యేకంగా ఎన్‌డీఆర్ఎఫ్ వారితో శిక్షణను ఇప్పించి ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందానికి రెస్క్యూ ఆపరేషన్ చేయడానికి ఉపయోగించే అన్ని రకాల పరికరాలను అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగించే 12 మంది సామర్థ్యం గల ఇన్ఫాటబుల్ రబ్బర్ బోట్(ఐఆర్‌బి)ను అందించడం జరిగిందన్నారు. ఈ బృందం భద్రాచలం ఏఎస్పీ ఆధ్వర్యంలో నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. విపత్తుల సమయాల్లో పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేయడానికి ఇటీవల సంభవించిన వరదల సమయంలో పోలీసులు చేపట్టిన చర్యలే నిదర్శనమని అన్నారు. డిడిఆర్ఎఫ్ బృందానికి అందజేసిన బోటును శనివారం భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ ఐపిఎస్, డిడిఆర్ఎఫ్ బృంద సభ్యులు పరిశీలించారు.

## ఘనంగా బోడెపూడి వర్ధంతి సభ




**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
శ్రామిక వర్గం యొక్క ఐక్యత కోసం కృషి చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడమే ఆదర్శ కమ్యూనిస్టు సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వెంకటేశ్వరరావుకి ఇచ్చే నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన బండారు చందర్రావు భవన్‌లో వర్ధంతి సభ జరిగింది. బోడెపూడి చిత్రపటానికి నాయకులు ఎం.సాయిబాబు మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆదర్శ ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు బోడెపుడి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు మొత్తం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ శాసనసభలో సిపిఎం అడుగుపెట్టే విధంగా కృషి చేయాలని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం గెలిపించడం ద్వారా ఈ నియోజకవర్గం యొక్క అభివృద్ధిని ముందుకు తీసుకుపోవాలని, పార్టీ శ్రేణులకు పోతినేని విజ్ఞప్తి చేశారు. ఈ వర్ధంతి సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, సూడి కృష్ణారెడ్డి, జల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సున్నంకంగా, ఎలమంచిలి వంశీ, దొడ్డ రవి, అన్నవరపు సత్యనారాయణ, మరణం చంద్రయ్య, ములుగు జిల్లా నాయకులు రత్నం రాజేందర్, కుమ్మరి శీను, కొప్పుల రఘుపతి, గ్యానం వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఏజన్సీ రైతులకు శుభవార్త

**వ్యవసాయ-విద్యా రుణాలపై మార్టిగేజ్ అవకాశం**

**సహకార రంగంలో సదవకాశం**



పల్లాకు ధన్యవాదాలర్పిస్తున్న జోగేశ్వరరావు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
ఎట్టకేలకు సహకార రంగంలో..,ఏజన్సీ రైతులకు సదవకాశం దక్కింది. గిరిజన ప్రాంతాల్లోని గిరిజనేతర రైతులు గడచిన మూడేళ్ళుగా రుణాల కోసం అవస్థలు పడుతున్నారు. అస్తి తనఖా విధానాన్ని నిలిపివేయడంతో వ్యవసాయ-విద్యా రుణాలు పొందడానికి వారికి వెసులుబాటు లేకుండా పోయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు.జోగేశ్వరరావు ఈ విషయంలో చాలా కాలంగా పోరాటం చేస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లోని సాగుదారులకు కూడా మార్టిగేజ్ ఫెసిలిటీ కల్పించి, వారిని ఆర్ధికంగా ఆదుకోవాలని ఆయన జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ద్వారా వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డికి కూడా వీలున్నప్పుడల్లా విజ్ఞప్తులు చేస్తూనే వచ్చారు. చివరికి ఆయన కృషి ఫలించింది.

ధరణి పోర్టల్లో "బ్యాంక్ తనఖా" ఆప్షన్ కల్పించారు. దీంతో అనేక అవసరాలకోసం ఏజన్సీ రైతులు ప్రైవేటు వడ్డీవ్యాపారులమీద ఆధారపడే దుస్థితి తప్పింది. దీనిపై జోగేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ, ఈ సదవకాశాన్ని అందించిన వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్రరైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా.రాజేశ్వరరెడ్డి, ఎంఎల్ఎ మెచ్చా. నాగేశ్వరరావు లకు ధన్యవాదాలర్పించారు. ప్రతీ రైతూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.